www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 2 సంచిక -365 శుక్రవారం 28 మార్చి 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

## కక్షసాధింపు చర్యలు తీసుకుంటే

# మీరంతా జైలులోనే

- వాడీవేడీగా అసెంబ్లీ సమావేశాలు
- నాపై కక్షతో బిడ్డ పెళ్లికి బెయిల్‌పై వచ్చేలా జైల్లో పెట్టారు
- తెలంగాణను అప్పలకుప్ప చేసి అప్పగించారు
- అప్పలకు వడ్డీలు కట్టడానికే సరిపోతోంది
- కాళేశ్వరం పేరుతో డబ్బులు వృధా చేశారు



హైదరాబాద్, మార్చి 27 ప్రజావినికిడి:
గత 15 నెలల కాంగ్రెస్ ప్రభుత్వంలో కక్షసాధింపు చర్యలకు పాల్పడలేదని, మేం నిజంగా కక్ష సాధింపు చర్యలకు పాల్పడితే వాళ్లు అక్కడ కూర్చుని నోటికొచ్చినట్లు మాట్లాడేవారు కాదు, మీ కుటుంబమంతా చర్లపల్లి, చెంచల్‌గూడ జైల్లో ఉండేవారు కానీ, ఆ పని నేను చేయలేదు, ప్రజలు అధికారం ఇచ్చింది నా కక్ష తీర్చుకోవడానికి కాదని నేను విజ్ఞత ప్రదర్శించానని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలిపారు. నా మీద కక్ష చూపిన వారిని దేవుడే ఆసుపత్రిపాలు చేశాడు అని అన్నారు.
గురువారం శాసనసభలో బిఆర్ఎస్ సభ్యుడు కె.టి.రామారావు కు సిఎం కౌంటర్ ఇస్తూ సలహాలు, సూచనలు ఎదుటివారికి ఇవ్వడానికే కానీ పాటించడానికి కాదు అన్నట్లుగా కెటిఆర్ వైఖరి ఉందన్నారు.

2లో.

## వందశాతం రుణమాఫీ

# నిరూపిస్తారా?



- మహిళలకు తులం బంగారం హామీ ఏమయ్యింది.
- దొడ్డువడ్లకు 500 బోనస్ ఎక్కడ పోయింది
- బిఆర్ఎస్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి పెట్టింది
- ద్రవ్యవినిమయ బిల్లుపై చర్చలో కెటిఆర్

హైదరాబాద్, మార్చి 27 ప్రజావినికిడి: కొండారెడ్డి పల్లి పోదామా.. కొడంగల్ పోదామా..? రాష్ట్రంలో ఏ గ్రామంలోనైనా వందశాతం రుణమాఫీ అయ్యిందని నిరుపిస్తారా..? అంటూ అసెంబ్లీలో ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. మిగతాది 2లో...

# డీలిమిటేషన్‌తో నష్టం

- వ్యతిరేకంగా అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం
- రాజకీయ ప్రయోజనం లేనందునే సీట్లు పెంచలేదు
- అవసరమైతే కేంద్రంపై పోరాడుతాం : సీఎం రేవంత్



3లో.

# 2వేల వీసా దరఖాస్తులు రద్దు

హైదరాబాద్, మార్చి 27 ప్రజావినికిడి:
మోసాల కారణంగా భారతదేశంలోని అమెరికా రాయబార కార్యాలయం 2 వేలకు పైగా వీసా దరఖాస్తులను రద్దు చేసింది. అపాయింట్ మెంట్ ల విషయంలో అక్రమాలు, ప్రధానంగా నిబంధనల ఉల్లంఘనలను గుర్తించి ఆ దరఖాస్తులను సస్పెండ్ చేసినట్లు బుధవారంనాడు తెలిపారు.ఏజెంట్లు, దళారీలు చేసిన సుమారు 2 వేల వీసా అపాయింట్ మెంట్ లను భారతదేశంలోని అమెరికా కాన్సలేట్ ల అధికారులు రద్దుచేశారని యుఎస్ పేర్కొంది. అమెరికా విధానాలను, నిబంధనలను ఉల్లంఘించే ఏజెంట్లు, మధ్యవర్తుల






2లో.

# వచ్చే ఏడాదిలోగా దేవాదుల పూర్తి

## దేవన్న పేట పంప్‌హౌజ్ ప్రారంభించిన మంత్రులు

## ఇంకెక్కడి వసుధైక

# కుటుంబం?

- కుటుంబ వ్యవస్థ క్షీణతపై సుప్రీంకోర్టు ఆందోళన.
- వసుధైక కుటుంబం భావనను విస్మరిస్తున్నామని వ్యాఖ్య
- కుటుంబ కలహాలపై విచారణ సందర్భంగా వ్యాఖ్యలు
- ఒంటరి కుటుంబాల సంఖ్య పెరుగుతోందని ఆవేదన



న్యూఢిల్లీ,మార్చి 27 ప్రజావినికిడి:
భారతీయ కుటుంబ వ్యవస్థ క్షీణిస్తోందని సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. వసుధైక కుటుంబం అనే భావనను విశ్వసించే మనం సొంత కుటుంబ సభ్యులతోనే కలిసి ఉండలేకపోతున్నామని కోర్టు విచారం వ్యక్తం చేసింది. ఈ ధోరణి ఒంటరి కుటుంబాలకు దారితీస్తోందని వ్యాఖ్యానించింది. మిగతాది 2లో...

## అక్రమంగా ప్రవేశించే వారిని

# అడుగు పెట్టనివ్వం

- చట్టబద్ధంగా వచ్చే వారికి స్వాగతం పలుకుతాం
- దేశాభివృద్ధికి సహకరించే వారికి మద్దతు ఉంటుంది
- ఇమ్మిగ్రేషన్ బిల్లుపై చర్చలో హోంమంత్రి అమిత్ షా

న్యూఢిల్లీమార్చి 27 ప్రజావినికిడి:
అక్రమంగా దేశంలోకి ప్రవేశించే వారికి చోటు లేదని, ఇదేమీ ధర్మసత్రం కాదని కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షా కఠినంగా హెచ్చరించారు. విద్యా, వ్యాపార పరంగా భారత్‌లోకి విదేశీయులను ఆహ్వానిస్తామని అన్నారు. కానీ, దురుద్దేశంతో దేశంలోకి ప్రవేశించే వారి పట్ల కఠిన వైఖరితో ఉంటామని హెచ్చరించారు.



## 177మంది

# అధికారులపై కొరడా

### రిటైర్ అయి కాంట్రాక్టు పద్ధతిలోపని చేస్తున్న వారిని తొలగిస్తూఉత్తర్వులు

### మెట్రో రైల్ ఎండిఎన్‌విఎస్ రెడ్డి, వైటిడిఎ వైస్ చైర్మన్ కిషన్‌రావు తదితరులకు ఉద్వాసన

హైదరాబాద్ : 2014 నుంచి ఇప్పటివరకు రిటైర్ అయి వివిధ శాఖల్లో కొనసాగుతు న్న 177 మందిపై ప్రభుత్వం కొరడా ఝుళిపించింది. ఈ నేపథ్యంలోనే రిటైర్‌మెంట్ అయి వివిధ హోదాల్లో కొనసాగుతున్న అధికారులు, ఉద్యోగులను తొలగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గురువా రం సాయంత్రం ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వం తొలగించిన వారిలో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, రీ అపాయింట్‌మెంట్ కింద పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగులు ఉన్నారు. ఇందులోమెట్రో రైల్ ఎండి ఎన్వీవిఎస్ రెడ్డి, హైదరాబాద్ వాటర్‌వర్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం.సత్యనారాయణ, వైటిడిఏ వైస్ చైర్మన్ జి.కిషన్‌రావు, వైటిడిఏ చీఫ్ ఇంజనీర్, హెచ్‌ఎండిఏ చీఫ్ ఇంజనీర్ బిఎల్‌ఎన్ రెడ్డి, హెచ్‌ఎండిఏ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ డి.భాస్కర్,హెచ్‌ఎండిఏ అసిస్టెంట్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ పి.రాములు, హెచ్‌ఎండిఏ ప్లాంటేషన్ అసిస్టెంట్ మేనేజింగ్ డైరెక్టర్ జి.ప్రభాకర్ రెడ్డి, హెచ్‌ఎంఆర్‌ఎల్ డైరెక్టర్, చీఫ్ జనరల్ మేనేజర్ హెచ్‌జిసిఎల్ ఓఆర్‌ఆర్‌లో పనిచేసే బి.ఆనందమోహన్, టిఎస్ రెరాలో జాయింట్ కలెక్టర్‌గా పనిచేసే ఎస్.సత్తయ్యలు ఉన్నారు. టియూఎఫ్ఐడిసి, విటిడిఏ, డిఎంఏ, హైదరాబాద్ వాటర్‌వర్క్, మెప్మా, ఈఎన్‌సి పిహెచ్, హెచ్‌ఆర్‌డిసిఎల్, కుడా, వైటిడిఏ, హెచ్‌ఎండిఏ. హెచ్‌ఎంఆర్‌ఎల్, టిఎస్ రెరా, సుడా, జిహెచ్‌ఎంసిలో పనిచేసే అధికారులు, ఉద్యోగులను ప్రభుత్వం తొలగించింది. వెంటనే ఈ ఉత్తర్వులు అమల్లోకి వస్తాయని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పేర్కొన్నారు

## ఐదేళ్లలో 4లక్షల 3వేల

# 664 కోట్ల అప్పులు

- కార్పొరేషన్ల ద్వారా అప్ప రూ.2 లక్షల 20 వేల కోట్లు
- వెల్లడించిన కాగ్ నివేదిక ...
- అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన భట్టి విక్రమార్క



2లో.

## బంగ్లాకు జాతీయ దినోత్సవ శుభాకాంక్షలు

### తాత్కాలిక అధ్యక్షుడు యూనస్‌కు మోడీ లేఖ

న్యూఢిల్లీ, మార్చి 27 ప్రజావినికిడి: బంగ్లాదేశ్ 53వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత ప్రధాని మోడీ బంగ్లా తాత్కాలిక అధినేతకు లేఖ రాశారు. బంగ్లాదేశ్ 53వ జాతీయ దినోత్సవం జరుపుకున్న సందర్భంగా గురువారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వాధినేత ముహమ్మద్ యూనస్‌కు లేఖ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు.



ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# 2వేల వీసా దరఖాస్తులు రద్దు

విషయంలోనిర్దాక్షిణ్యంగా వ్యవహరిస్తామని అమెరికా రాయబార కార్యాలయం ఒక పోస్ట్ లో తెలిపింది. అమెరికా కాన్సలేట్ లు తీసుకున్న నిర్ణయాలు తక్షణం అమలులోకి వస్తాయని, ఆ అపాయింట్ మెంట్ లను రద్దు చేస్తున్నామని రాయబారకార్యాలయం తెలిపింది.వ్యాపారం, టూరిజానికి సంబంధించిన బి1, బి2 వీసాలకు సంబంధించిన దరఖాస్తులు ఈ మధ్య కాలంలో చాలా వరకూ పెండింగ్ లో ఉన్నాయి.2022-2023 నుంచీ వాణిజ్య పరమైన, టూరిజానికి సంబంధించిన వీసాల కోసం నిరీక్షించే గడువు 800 నుంచి 1000 రోజులు అంటే దాదాపు మూడేళ్ల వరకూ ఉంటోంది.వీసాల జారీ విషయంలో జరుగుతున్న జాప్యంపై 2022లోనే విదేశాంగమంత్రి ఎస్ జైశంకర్ అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ కు భారత ఆందోళనను వివరించారు. అప్పట్లో ఆయన వీసాల జారీలో జాప్యానికి కోవిడ్ -19 ను సాకుగా చూపారు. ఈ జనవరిలో ట్రంప్ రెండో సారి అధ్యక్షుడు అయిన తర్వాత కూడా జైశంకర్ వీసాల జారీలో జాప్యంపై అమెరికా అధికారులను సంప్రదించారు. బిజినెస్, టూరిస్ట్ వీసాలే కాదు. స్టూడెంట్ వీసా దరఖాస్తుల తిరస్కరణలు కూడా పెరిగాయి. అమెరికా ఆర్థిక సంవత్సరం 2023 అక్టోబర్ -2024 నవంబర్ మధ్య అమెరికాలో విద్యాభ్యాసం కోసం ఎఫ్ -1 వీసాల కోసం 6లక్షల 79 వేల మంది భారతీయ విద్యార్థులు దరఖాస్తు చేసుకుంటే, 2 లక్షల 79 వేల అప్లికేషన్లను తిరస్కరించారు. అంటే 41 శాతం దరఖాస్తులను తిరస్కరించారన్న మాట.

# ఇంకెక్కడి వసుధైక కుటుంబం?

(మొదటి పేజి తరువాయి)

ఉత్తరప్రదేశ్ లోని సుల్తాన్‌పూర్ జిల్లాకు చెందిన ఒక మహిళ తన పెద్ద కొడుకును ఇంటి నుంచి బయటికి పంపించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేసింది.

ఈ పిటిషన్‌ను జస్టిస్ పంకజ్ మిత్తల్, జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టిలతో కూడిన ధర్మాసనం విచారించింది. కుమారుడు తల్లిని అవమానించాడని లేదా ఆమె జీవితంలో జోక్యం చేసుకున్నాడని చెప్పడానికి ఎటువంటి ఆధారాలు లేవని కోర్టు తెలిపింది. ఆస్తికి తండ్రి మాత్రమే యజమాని అని చెప్పలేమని, కుమారుడికి కూడా అందులో వాటా ఉంటుందని కోర్టు పేర్కొంది. కొడుకును ఇంటి నుంచి పంపించేంత తీవ్రమైన చర్యలు తీసుకోవలసిన అవసరం లేదని ధర్మాసనం అభిప్రాయపడింది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని సుల్తాన్‌పుర్ జిల్లాకు చెందిన కల్లూ మాల్, సంతోలా దేవీ దంపతులకు ముగ్గురు కొడుకులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. అయితే కుమారులకు, తల్లిదండ్రులకు మధ్య సత్సంబంధాల్లేవు. తమ కుమారుల నుంచి జీవనభృతి ఇప్పించాలంటూ 2017లో స్థానిక ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించగా... తల్లిదండ్రులకు నెలకు రూ.8 వేలు చెల్లించాలంటూ ఆదేశించింది. ఈ క్రమంలోనే పెద్ద కుమారుడికి, తల్లిదండ్రులకు మధ్య ఆస్తి వివాదం చెలరేగింది. ఇది కొనసాగుతుండగానే... కల్లూ మాల్ మృతి చెందారు. దాంతో సంతోలాదేవి తన పెద్ద కుమారుడికి వ్యతిరేకంగా సుప్రీంకోర్టును ఆశ్రయించారు.ఆమె పిటిషన్ పై విచారణ సందర్భంగా కోర్టు కుటుంబ వ్యవస్థపై కీలక వ్యాఖ్యలు చేసింది. మనమంతా వసుధైక కుటుంబం అనే భావనను నమ్ముతామని, కానీ కుటుంబ ఐక్యతను కాపాడుకోవడంలో విఫలమవుతున్నామని పేర్కొంది. కుటుంబం అనే భావన కనుమరుగవుతోందని, మనం ఒక వ్యక్తి, ఒక కుటుంబం అనే వ్యవస్థకు చేరువలో ఉన్నామని సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది.

# వచ్చే ఏడాదిలోగా దేవాదుల పూర్తి

## దేవన్న పేట పంప్‌హౌజ్ ప్రారంభించిన మంత్రులు

వరంగల్, మార్చి 27 ప్రజావినికిడి:: వచ్చే ఏడాది డిసెంబర్‌లోగా దేవాదుల ప్రాజెక్టు పనులన్నీ పూర్తి చేస్తామని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. దేవాదుల ప్రాజెక్టులో భాగంగా దేవన్నపేట వద్ద నిర్మించిన పంప్ హౌజ్‌ను మంత్రులు ఉత్తమ్, పొంగులేటి స్విచ్ ఆన్ చేసి గురువారం ప్రారంభించారు. అనంతరం ధర్మసాగర్ రిజర్వాయర్ వద్ద గోదావరి జలాలకు మంత్రులు ఇద్దరు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. వరంగల్ ప్రజలకు మాటిస్తున్నాం.. 2026 డిసెంబర్ లోగా దేవాదుల ప్రాజెక్ట్ మొత్తం పూర్తి చేస్తామని పేర్కొన్నారు. రెండున్నర దశాబ్దాలుగా దేవాదుల ప్రాజెక్టు నిర్మాణంలో ఉంది. ఇందులో మూడవ ఫేస్ దేవన్నపేట పంప్ హౌజ్‌ను ఇవాళ ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. 600 క్యూసెక్కుల నీటిని ఈ మోటార్ ద్వారా ఎత్తిపోస్తున్నామని తెలిపారు. 15 రోజుల్లో మరొక మోటార్‌ను అందుబాటు-లోకి తీసుకొస్తామని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని పెండింగ్ ప్రాజెక్టులను తక్కువ ఖర్చుతో పూర్తిచేసి సాగు, తాగు నీరందిస్తామని పేర్కొన్నారు. మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాలేకపోయినా ఇందిరమ్మ ప్రభుత్వం అందరి సంక్షేమ కోసం పని చేస్తోందని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో స్టార్ట్ అయిన దేవాదుల పనులు ఇప్పుడు అదే ప్రభుత్వంలో పూర్తి అవుతున్నాయన్నారు. దేవాదుల ప్రాజెక్ట్‌లోని దేవన్నపేట మోటారును ప్రారంభించామని.. దీని ద్వారా 600 నుంచి 650 క్యూసెక్కుల నీళ్లు ధర్మసాగర్‌కు చేరుతాయని తెలిపారు. తెలంగాణను సస్యశ్యామలంగా మార్చేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఒక మోటార్ ఆన్ చేసి 600 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. అక్కడి నుంచి గోదావరి జలాలు ధర్మసాగర్ రిజర్వాయర్‌లోకి చేరుకున్నాయి. అనంతరం అక్కడ ఇద్దరు మంత్రులు పూజలు నిర్వహించారు. 15 రోజుల్లో మరో మోటార్ ఆన్ చేస్తామన్నారు. గత ప్రభుత్వం దేవాదుల ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసిందని, ఈ ఏడాది చివరికల్లా దేవాదుల ప్రాజెక్టు అన్ని దశల పనులు పూర్తి చేస్తామని తెలిపారు.

# ఐదేళ్లలో 4లక్షల 3వేల 664 కోట్ల అప్పులు

హైదరాబాద్, మార్చి 27 ప్రజావినికిడి: తెలంగాణ అసెంబ్లీలో గురువారం కాగ్ నివేదికను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఫైనాన్స్ అకౌంట్స్, అప్రోప్రియేషన్ అకౌంట్స్‌పై కాగ్ నివేదిక సమర్పించగా దానిని, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టారు. ఇందులో 2023-24 బడ్జెట్ అంచనా రూ.2,77,690 కోట్లు- కాగా, చేసిన వ్యయం రూ.2,19,307 కోట్లు-గా చెప్పారు. గత ఐదేళ్లలో 4లక్షల 3వేల 664 కోట్ల అప్పులు చేసినట్టు సదరు కాగ్ రిపోర్టులో వెల్లడైంది. 2023-24 ఏడాదిలో పబ్లిక్ మార్కెట్ నుంచి రూ. 49,618 కోట్ల అప్పులు తీసుకున్నట్టు కాగ్ పేర్కొంది. గత ఏడాది కాలంలో 200 శాతం ఎఇః పరిధి పెరిగినట్లు- తెలిపింది. పలు కార్పొరేషన్ల ద్వారా తీసుకున్న అప్పు రూ.2 లక్షల 20 వేల కోట్లని వెల్లడించింది. వేతనాల కోసం రూ.26,981 కోట్లు- ఖర్చు చేసినట్టు- కాగ్ రిపోర్ట్‌లో వెల్లడైంది. ప్రభుత్వ ఖజానాకు పన్ను ఆదాయం నుంచే 61.89 శాతం నిధులు వస్తున్నాయని, 2023-24లో కేంద్రం నుంచి వచ్చిన గ్రాంట్లు రూ.9,934 కోట్లని కాగ్ వెల్లడించింది. రెవెన్యూ రాబడుల్లో 45??? సర్కారీ ఉద్యోగుల వేతనాలకు తెచ్చిన అప్పులకు వడ్డీ చెల్లింపులు, పెన్షన్లకే ఖర్చవుతోందని నివేదికలో తెలిపింది. 2023-24లో రెవెన్యూ మిగులు రూ.779 కోట్లని, లోటు- రూ49,977 కోట్లుని స్పష్టం చేసింది. ప్రభుత్వ ఖజానాకు పన్ను ఆదాయం నుంచే 61.89 శాతం నిధులు వస్తున్నాయని, 2023-24లో కేంద్రం నుంచి వచ్చిన గ్రాంట్లు రూ.9,934 కోట్లని కాగ్ వెల్లడించింది. రెవెన్యూ రాబడుల్లో 45??? సర్కారీ ఉద్యోగుల వేతనాలకు తెచ్చిన అప్పులకు వడ్డీ చెల్లింపులు, పెన్షన్లకే ఖర్చవుతోందని నివేదికలో తెలిపింది. 2023-24లో రెవెన్యూ మిగులు రూ.779 కోట్లని, లోటు- రూ49,977 కోట్లు-ని స్పష్టం చేసింది.2023-24లో స్థానిక సంస్థలు, ఇతర సంస్థలకు రూ.76,776 కోట్లు- చెల్లింపులు జరిగాయని, 11??? పెరుగుదల స్థానిక సంస్థలు, ఇతర సంస్థలకు ప్రభుత్వం నిధుల పెంపుదలగా చెప్పింది. 2022-24లో ప్రభుత్వం తీసుకున్న అప్పు రూ.53,144 కోట్లు-గా కాగ్ వెల్లడించింది. బడ్జెట్ అంచనాలో 79 శాతం వ్యయం అయిందని, ఆమోదం పొందిన బడ్జెట్ కంటే అదనంగా అంచనాల్లో 33 శాతం ఖర్చు కాగా, ఇది రూ.1,11,477 కోట్లు-గా కాగ్ నివేదికలో వెల్లడైంది.

# వందశాతం రుణామాఫీ నిరూపిస్తారా?

- కొండారెడ్డి పల్లి పోదామా.. కొడంగల్ పోదామా..? రాష్ట్రంలో ఏ గ్రామంలోనైనా వందశాతం రుణమాఫీ అయ్యిందని నిరుపిస్తారా..? అంటూ అసెంబ్లీలో ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. ఒకవేళ రుణమాఫీ 100 శాతం పూర్తి అయినట్లు నిరూపిస్తే రాజకీయాల నుంచి పూర్తిగా తప్పుకుంటానని సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ అసెంబ్లీలో సవాల్ విసిరారు. రైతు భరోసా కింద రైతులకు రూ.15 వేలు ఇస్తామని చెప్పలేదా..? మహిళలకు తులం బంగారం ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. దొడ్డు వడ్లకు కూడా క్వింటాకు రూ.500 వంద బోనస్ ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పారు.. కానీ ఎన్నికల తర్వాత మాట మార్చి కేవలం సన్న వడ్లకే ఇస్తామని కాంగ్రెస్ రైతులను మోసం చేసిందని విమర్శించారు. రాష్ట్రంలో ఉప్పు - నిప్పులాగా కొట్లాడుకుంటాం.. కానీ చెన్నైలో సీఎం రేవంత్ రెడ్డిని గౌరవించానని, అది నా సంస్కారం అని కేటీఆర్ పేర్కొన్నారు. రేవంత్ రెడ్డికి ఒక్కటి చెప్పదలచుకున్నా.. మీరు నేను చెన్నై మీటింగ్‌కు వెళ్లాం. అక్కడ మీరు ఒక ప్రతిపాదన పెట్టారు. నేను మీ పార్టీ వ్యక్తిని కాదు.. ఇక్కడ ఉప్పు నిప్పులాగా కొట్లాడుకుంటాం.. కానీ నేను మిమ్మల్ని గౌరవించి.. మా సీఎం చెప్పిన మాట కరెక్ట్ అని 33 శాతం కాదు 36 శాతం ఇవ్వొచ్చని చెప్పాను. ఎందుకంటే నాకు ఆ సంస్కారం ఉంది. ఎందుకంటే నీవు మా ముఖ్యమంత్రివి కాబట్టి.. హద్దులు, సరిహద్దులు దాటిన తర్వాత నిన్ను కాపాడాలి.. నిన్ను గౌరవించాలి.. అది నా బాధ్యత అని కేటీఆర్ తెలిపారు. అలాగే కేంద్రం చేస్తున్న అక్రమాలపై నిలదీయాల్సిందేనని అన్నారు. గత పదేళ్లుగా బిఆర్ఎస్ హయాంలోనూ కేంద్రంతో సఖ్యతగా ఉన్నా దక్కిందేమీ లేదన్నారు. ఓ స్త్రీ రేపు రా' మాదిరి కాంగ్రెస్ పరిపాలన ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. తెల్లారి లేస్తే ప్రజాపాలన అంటారు. కానీ నేతి బీరకాయలో నెయ్యి ఎంత ఉందో.. మీ ప్రజా పాలనలో ప్రజాస్వామిక స్ఫూర్తి కూడా అంతే ఉంది. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామంటున్నరు. కానీ అత్తాకోడల్లకు పంచాయతీ పెట్టారు. తులం బంగారం, ఆసరా పెన్షన్ల కోసం అత్తాకోడళ్ల మధ్య గొడవలు జరుగుతున్నాయి. అప్పట్లో ఊర్లల్లో గోడల మీద రాసేది ఓ స్త్రీ రేపు రా అని.. ఇవాళ వీళ్ల పరిపాలన కూడా అట్లనే ఉంది. ఏది అడిగినా ఓ స్త్రీ రేపు రా.. మహిళలను కోటీశ్వరులను చేస్తారంటా.. ఎట్ల చేస్తారో తెలియదు కానీ.. 40 శాతం బడ్జెట్‌ను చూసిన తర్వాత ప్రజలకు అర్థమైంది వీళ్ల పాలన అని కేటీ-ఆర్ పేర్కొన్నారు. రూ. 2500 కోసం ఆడబిడ్డలు ఎదురు చూస్తున్నారు. బంగారం అన్నారు.. లంకె బిందెలు దొరికినక ఇస్తారా..? కేసీఆర్ కిట్ బంద్ అయిపోయింది. న్యూట్రిషన్ కిట్ ఆగిపోయింది. బతుకమ్మ చీరలు, రంజాన్ తోఫా బంద్, ఆశాలు, అంగన్‌వాడీ కార్మికులను మోసం చేశారు. ఇంచా చాలా ఉన్నాయి.. -కై-మ్ రేట్ పెరిగిపోతోందని డీజీపీనే స్వయంగా చెప్పారు. ప్రోటోకాల్ వయిలేషన్స్ కూడా జరుగుతున్నాయని కేటీ-ఆర్ పేర్కొన్నారు. హరీశ్‌రావు మీద పెట్రోల్ పోసి చంపేస్తా అని కాంగ్రెస్ నాయకుడు అంటడు.. కానీ చర్యలు, కేసులు ఉండవు. కానీ మా మీద కేసులు, చర్యలు ఉంటాయి. ఉద్యోగులకు డీఏలు, పీఆర్సీ, ఐఆర్ పెండింగ్‌లో ఉన్నాయి. ఐఆర్ అంటే ఇప్పట్లో రాదు.. డీఏ అంటే దయచేసి అడగొద్దు.. పీఆర్సీ అంటే పనికి రాని చర్చలు అని ఉద్యోగులు అనుకుంటున్నారు. అలా పరిస్థితి అయిపోయింది. ఓల్డ్ పెన్షన్ స్కీం ఎప్పుడు తెస్తారో చెప్పాలి. కానీ కోపంతో రద్దు చేశారు. ఫార్మా సిటీలు వద్దన్నారు.. ఫార్మా విలేజ్‌లు ముద్దన్నారు. ఏమైంది..? కొడంగల్‌లో ఏం జరిగింది. ఈ విషయంలో సీఎంది తప్పు కాదు.. బిజీగా ఉంటారు. లగచర్లలో ఫార్మా విలేజ్ పెట్టాలనుకున్నప్పుడు మీ సోదరుడితోనో.. మీ నాయకులతో మాట్లాడి ఒప్పించి ఉండాల్సిందే. లగచర్ల రైతుల ధర్నాలు, రాస్తారోకోలు పట్టించుకోలేదు. ఆఖరికి అధికారులు పోతే లొల్లి యింది. దాన్ని మాకు అంటగడితే ఎలా..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేటీఆర్ ప్రశ్నించారు. ఎవరు ఏమనుకున్నా సరే.. తెలంగాణ జాతిపిత కచ్చితంగా కేసీఆరే.. బూతుపిత రేవంత్ రెడ్డినే అవుతారు అని కేటీఆర్ విమర్శించారు.

ముఖ్యమంత్రికి ఎవరో ఏకే47 గురించి చెప్పారు. ఎవరో కాల్చి చంపారంట..? ఏకే47 తో పాటు తుపాకుల గురించి ఆయనకు తెలిసినంత మాకు తెల్వది. తెలంగాణ ఉద్యమంలో ప్రజల మీదకు తుపాకి తీసుకుపోయిన రైఫిల్ రెడ్డి ఆయన. అసలు ఎవరు ఎవర్ని చంపి అధికారం లాక్కున్నారు..? పాపం పాత కాంగ్రెసోళ్లను అందర్నీ ఖతం చేసి ఆయన పదవి లాక్కుని ఇవాళ మమల్ని అంటే ఎలా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. తెలంగాణ రైజింగ్ అంట.. అట్టర్ ఫ్లాప్ సినిమాకు అట్టహాసంగా శత దినోత్సవం చేసినట్ట- విఫల పాలనకు విజయోత్సవాలు నిర్వహించారు. అని కేటీఆర్ పేర్కొన్నారు.

----

# అక్రమంగా ప్రవేశించే వారిని అడుగుపెట్టనివ్వం

దేశాభివృద్ధికి సహకరించే వారికి మేము ఎల్లప్పుడు సహకరిస్తాం. కానీ, దురాలోచనతో దేశంలోకి ప్రవేశించి.. హాని కలిగించాలనుకునే వారి పట్ల మోదీ సర్కారు కఠిన వైఖరి అవలంబిస్తుంది. ఎట్టి పరిస్థితుల్లోనూ వారిని దేశంలో అడుగు పెట్టనివ్వం. అలాంటి వారికి మా దేశం ధర్మశాల కాదని గుర్తు పెట్టుకోవాలని అమిత్ షా హెచ్చరించారు. పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో ఇమ్మిగ్రేషన్ బిల్లును లోక్‌సభ గురువారం ఆమోదించింది.

వలస అనేది ఒక ప్రత్యేక సమస్య కాదు. దేశంలోని అనేక సమస్యలు దీనితో ముడిపడి ఉన్నాయి. జాతీయ భద్రత దృష్ట్యా, దేశ సరిహద్దులోకి ఎవరు ప్రవేశిస్తారో తెలుసుకోవడం చాలా ముఖ్యం. దేశ భద్రతకు హాని కలిగించే వారిపై తీవ్రంగా వ్యవహరిస్తామని అన్నారు. ఈ బిల్లు దేశ భద్రతను బలోపేతం చేస్తుందని, 2047 నాటికి భారతదేశం ప్రపంచంలోనే అత్యంత అభివృద్ధి చెందిన దేశంగా అవతరించేందుకు సహాయపడుతుందని కేంద్ర హోం మంత్రి అన్నారు. ఈ బిల్లు చట్టరూపం దాల్చిన తర్వాత, వలసలు, విదేశీ పౌరులకు సంబంధించిన నాలుగు పాత చట్టాలు కూడా రద్దు చేయబడతాయి. దీంతో అక్రమ చోరబాటు- దారులకు అడ్డుకట్టపడుతుంది. ఇమ్మిగ్రేషన్ అండ్ విదేశీ బిల్లు 2025 చట్టంగా మారిన తర్వాత ప్రభుత్వం 4 చట్టాలను రద్దు చేస్తుంది. వీటిలో విదేశీయుల చట్టం 1946, పాస్‌పోర్ట్ చట్టం 1920, విదేశీయుల నమోదు చట్టం 1939, వలస చట్టం 2000 ఉన్నాయి. ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ బిల్లు 2025 ప్రకారం.. ఎవరైనా నకిలీ పాస్‌పోర్ట్ లేదా వీసా ఉపయోగించి భారత్ లోకి ప్రవేశిస్తే లేదా దేశంలో ఉంటున్నట్లు- తేలితే ఏడు సంవత్సరాల వరకు జైలు శిక్ష, రూ. 10 లక్షల వరకు జరిమానా విధించనున్నారు. ఈ బిల్లు భారత్ సందర్శించే ప్రతి విదేశీయుడి గురించిన మొత్తం సమాచారాన్ని స్వీకరిస్తుందని షా తెలిపారు. అక్రమంగా మయన్మార్ నుంచి దేశంలోకి వచ్చే రోహింగ్యాలు, బంగ్లా దేశీయుల సంఖ్య పెరిగిపోయిందని.. వ్యక్తిగత ప్రయోజనాలతో లోనికి రానిస్తే అది భారత్‌కు సురక్షితం కాదని హితవు పలికారు. ఇమ్మిగ్రేషన్ బిల్లు దేశ భద్రతను పటిష్టం చేయడంతో పాటు- 2047 నాటికి భారత్‌ను ప్రపంచంలోనే అత్యంత అభివృద్ధి చెందిన దేశంగా రూపుదిద్దుకునేందుకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పశ్చిమ బెంగాల్‌లోని అధికార పార్టీ టీ-ఎంసీపై అమిత్ షా తీవ్ర ఆరోపణలు చేశారు. సీఎం మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ ప్రభుత్వం అక్రమ చొరబాట్లపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. చొరబాట్లను నివారించేందుకు కంచె ఏర్పాటు కోసం ఆ ప్రభుత్వం భూమిని కేటాయించలేకపోయింది. వారు చొరబాటుదారులపై దయ చూపుతున్నారు. అందుకే 450 కిలోమీటర్ల సరిహద్దులో కంచె వేసే పనులు పూర్తి కాలేదు. అక్రమ వలసదారులకు రాష్ట్ర ప్రభుత్వం ఆధార్ కార్డులు అందించి వివిధ ప్రాంతాల్లో వారికి సౌకర్యాలు కల్పిస్తోంది. దక్షిణ 24 పరగణాలలో అధిక సంఖ్యలో ఆధార్ కార్డులను గుర్తించాం. కానీ ప్రజలు చింతించాల్సిన అవసరం లేదు. వచ్చే ఏడాది బెంగాల్‌లో భాజపా ప్రభుత్వం ఏర్పాటుకాబోతుందని, అప్పుడు వారి భరతం పడతామని అన్నారు.

## కక్షసాధింపు చర్యలు తీసుకుంటే

# జైల్లో ఉండేవారు



హైదరాబాద్, మార్చి 27 ప్రజావినికిడి:

తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో వాడి వేడిగా చర్చ పరస్పర విమర్శలకు దారితీసింది. ద్రవ్యవినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా మునుపెన్నడూ లేని స్థాయిలో అధికార, ప్రతిపక్ష నాయకుల మధ్య మాటల తూటాలు పేలాయి. సీఎం రేవంత్ రెడ్డి.. కేటీఆర్ మధ్య పరస్పర విమర్శలు చోటుచేసుకున్నాయి. తొలుత మాట్లాడిన కేటీఆర్.. ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ ఆరోపణలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం తీవ్రంగా స్పందించారు. కేటీఆర్‌కు స్ట్రాం÷-రగ్ కౌంటర్ ఇచ్చారు. కక్ష సాధింపులకు పాల్పడితే కేటీఆర్ కుటుంబం అంతా జైల్లోనే ఉండేదన్నారు. కక్ష సాధింపు చర్యలు చేపట్టాల్సిన అవసరం తమకు లేదని.. దేవుడు, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని చెప్పారు.కక్ష సాధింపుల ఆలోచన ప్రభుత్వానికి లేదు. కక్ష సాధింపులకు పాల్పడితే మీరంతా చంచల్‌గూడ జైల్లోనే.. చర్లపల్లి జైల్లోనే ఉండేవారు. సలహాలు ఇస్తారనుకుంటే.. ఇష్టానుసారంగా ఆరోపణలు చేస్తున్నారు. అనుమతి లేకుండా డ్రోన్ ఎగురవేస్తే రూ. 500 ఫైన్ వేస్తారు. కానీ, ఎంపీగా ఉన్న తనను చర్లపల్లి జైలుకు పంపారు. జైల్లో నిద్రలేని రాత్రులు గడిపాను. డిటెన్షన్ సెల్లో 16 రోజులు నన్ను నిర్బంధించారు. రాత్రిపూట లైట్లు- ఆపమని అడిగినా.. జైలు సిబ్బంది ఆపేవారు కాదు. ఎందుకని అడిగితే.. పై నుంచి ఆదేశాలు ఉన్నాయనేవారు. రాజకీయ కక్షసాధింపులు చేసింది మీరు. నా బిడ్డ పెళ్లికి కూడా మధ్యంతర బెయిల్‌పై వచ్చి వెళ్లా. కక్ష సాధింపు మీదా నాదా పైనుంచి దేవుడు అన్నీ చూస్తాడని వేచి చూశా. నేను ప్రమాణస్వీకారం చేసిన రోజే.. వాళ్లు ఆస్పత్రి పాలయ్యారు. నేను కక్ష సాధింపులకు పాల్పడితే మీ కుటుంబం అంతా జైలుపాలే. ఇప్పటివరకు మేం అక్రమ కేసులు పెట్టలేదు. కేటీఆర్, కేసీఆర్‌ను జైల్లో వేయాలని చాలా మంది మమ్మల్ని అడుగుతున్నారు. కానీ, అక్రమ కేసులు పెట్టి వాళ్లను జైలుకు పంపే కక్షపూరిత రాజకీయాలు చేసే వ్యక్తిని కాదని రేవంత్ అన్నారు. భారాస మొదటి విడత ప్రభుత్వం కేవలం రూ.13 వేల కోట్లు- రుణమాఫీ చేసింది. తొలి విడత రుణమాఫీకి ఐదేళ్లు తీసుకున్నారు. రెండోసారి గెలిచాక రుణమాఫీని అసలు పూర్తే చేయలేదు. నాలుగేళ్ల తర్వాత మాత్రం రూ.11 వేల కోట్లు- మాఫీ చేశారు. నాలుగేళ్ల తర్వాత రుణమాఫీ చేసినందుకు వాటికి వడ్డీ రూ.8,500 కోట్లకు పైగా అయ్యింది. మేం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే రూ.26వేల కోట్లు- రుణమాఫీ చేశాం. ఎన్నికల కోడ్ అడ్డుపెట్టుకొని రైతుబంధు కూడా వేయలేదు. భారాస ఎగవేసిన రైతుబంధు రూ. 7,625 కోట్లు మేం చెల్లించాం. వరి వేస్తే ఉరే అని మాజీ సీఎం స్వయంగా బెదిరించారు. మేం మాత్రం వరి వేసిన వారికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఇచ్చాం అని రేవంత్ తెలిపారు.ప్రాజెక్టుల కోసం పేదల భూములు తీసుకున్న కేసీఆర్.. వాళ్ల బంధువుల భూములు మాత్రం తప్పించారని రేవంత్‌రెడ్డి విమర్శించారు. మల్లన్న సాగర్ ప్రాజెక్టు దిగువన ఉన్న రైతులు అందోళన చేయలేదా? అని ప్రశ్నించారు. 14 గ్రామాల ప్రజలను పోలీసులతో కొట్టించి బలవంతంగా భూసేకరణ చేశారన్నారు. ప్రాజెక్టు వద్ద ఎవరికి భూములు, ఫామ్‌హౌజ్‌లు ఉన్నాయో నిజనిర్ధారణ కమిటీ- వేద్దామా? కేసీఆర్ ఫామ్‌హౌజ్ చుట్టూ కాలువలు తీసినట్లు నిరూపిస్తాను. నేను భూసేకరణను వ్యతిరేకించలేదు.. పరిహారం చెల్లించాలని ధర్నాలు చేశాను. కమిషన్ల కోసం ప్రాజెక్టులను రీడిజైనింగ్ చేశారు. రూ.36వేల కోట్లతో పూర్తయ్యే ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును పక్కకు పెట్టి.. రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం చేపట్టారు. కాళేశ్వరం అవినీతి విషయంలో త్వరలోనే వీళ్లు జైలుకు వెళ్తారు. కాళేశ్వరంలో అవినీతి జరిగిందని ఏకసభ్య కమిషన్ నివేదిక ఇచ్చిందని రేవంత్ అన్నారు. అసలు బీఆర్ఎస్‌కు ఉచిత కరెంట్‌తో ఏం సంబంధం.. రాష్ట్రంలో ఉచిత కరెంట్ పేటెంట్ కాంగ్రెస్‌దే. రైతుల ఉచిత కరెంట్ కోసం రూ.33వేల కోట్లు- ఖర్చు చేశాం. బీఆర్ఎస్ పదేళ్లలో చేయని పనులు.. మేం 10 నెలల్లో చేశాం. తెలంగాణ ఏర్పడినప్పుడు రాష్ట్ర అప్పు రూ.72వేల కోట్లు-. కార్పోరేషన్ అప్పులు కూడా కలిపితే రూ.90 వేల కోట్లు-. ఈ పదేళ్లలో అప్పులే రూ.3.50లక్షల కోట్లు దాటింది. మేం అధికారంలోకి వచ్చే నాటికి అప్పు రూ.6.69 లక్షల కోట్లు-. ఇతర బకాయిలతో కలిపి రూ.7.05 లక్షల కోట్లు-. పెండింగ్ బిల్లులే రూ.40వేల కోట్లు పెట్టిపోయారు. మేం 15 నెలల్లో రూ.1.58లక్షల కోట్ల అప్పు చేశాం. కొత్తగా చేసిన అప్పులో రూ.1.53లక్షల కోట్లు- పాత అప్పులకే చెల్లించాం. కాళేశ్వరంపై రూ.70,490 కోట్లు అప్పు తీసుకొచ్చారు. కూలిపోయిన ఆ ప్రాజెక్ట్‌కు రూ.5వేల కోట్లకు పైగా చెల్లించాం. గత సీఎం డాక్టర్, ఇంజనీర్, డిజైనర్ నేనే అంటూ కాళేశ్వరం కట్టారు. ఇంజనీర్లు చెప్పినా వినకుండా.. మేడిగడ్డ దగ్గర ప్రాజెక్ట్ కట్టారు. ఏడో వింత అంటే మూడేళ్లకే పనికిరాకుండా పోయింది. ఇప్పుడు నీళ్లు నిలిపితే కూలుతుందని నిపుణులు చెబుతున్నారు. దశాబ్దాల క్రితం కాంగ్రెస్ నిర్మించిన ప్రాజెక్టుల వల్లే.. తెలంగాణలో వరి దిగుబడి పెరిగిందని అంటూ కెటిఆర్ పై విరుచుకు పడ్డారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
శుక్రవారం 28 మార్చి 2025

# క్వారీల్లో అక్రమంగా డంప్ చేస్తున్న నిందితులను పట్టుకొని కఠినంగా శిక్షించండి.

### సిపిఐ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ డిమాండ్..



**ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):** గాజులరామారం లోని సర్వేనెంబర్ 305,307లలో ఉన్న క్వారీలను కబ్జాదారులు పోలీస్ అధికారులు,రెవెన్యూ అధికారులు అంటే భయం లేకుండా రాత్రి కాకుండా పగలు కూడా టిప్పర్లను పెట్టి చదును చేస్తున్నారని,వారిని వెంటనే పట్టుకొని శిక్షించాలని సిపిఐ నాయకత్వం నేడు మండల రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ మల్లికార్జున రావు కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.నెల క్రితం రెవెన్యూ అధికారులు, హైడ్రాధికారులు అక్రమంగా డంపు చేస్తున్న టిప్పర్లను పట్టుకొని జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్లో అప్పగించి సీజ్ చేసినప్పటికీ భూకబ్జాదారులు ఎటువంటి భయం లేకుండా నెల తిరగకముందే మళ్లీ రాత్రి కాకుండా, పట్టపగలు రెవెన్యూ కార్యాలయం ఎదురుగ నుంచి టిప్పర్లలో పెద్దపెద్ద బండరాలను తీసుకువచ్చి క్వారీలను పూడుస్తున్నారని,ఆ టిప్పర్లకు బండరాళ్లు పడిపోకుండా ఎటువంటి రక్షణ లేదని ఒకవేళ అనుకోకుండా ఆ బండరాళ్లు కింద పడితే మరణించే పరిస్థితి కూడా ఉన్నదని,అలాంటి వారిపై రెవెన్యూ అధికారులు చుట్టపు చూపుగా చిన్న చిన్న సెక్షన్లు వేసి చేతులు దులుపుకుంటే సరిపోదని వెంటనే వారి పైన కఠినమైన శిక్షలు వెయ్యాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా నిన్న టిప్పర్లు వాటి వీడియోలను అదేవిధంగా టిప్పర్ నెంబర్లను కూడా వినతిపత్రంతో జతపరచడం జరిగింది.రానున్న రోజుల్లో హైడ్రా ప్రజావాణిలో కూడా ఫిర్యాదు చేస్తామని సిపిఐ నాయకులు అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి సదానంద్, సిపిఐ నాయకులు రవి, సామెల్,ప్రభాకర్, జంబు,కార్తీక్ పాల్గొన్నారు.

## 27లక్షల రూపాయల మున్సిపల్ నిధులతో సి సి రోడ్ నిర్మాణ పనులుప్రారంభించినకోలన్ హన్మంత్ రెడ్డి..

**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):**



కొంపల్లి మున్సిపాలిటీ జయభేరి పార్క్ బాలాజీ హైట్స్ అపార్ట్మెంట్ నుండి అమర్ తేజ అపార్ట్మెంట్ వరకు సుమారు 27 లక్షల రూపాయల మున్సిపల్ నిధులతో (సి సి రోడ్డు)నిర్మాణ పనులను కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హనుమంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు.ఈ యొక్క కారిక్రమంలో కొంపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బైరి ప్రశాంత్ గౌడ్, మాజీ సర్పంచ్ జమ్మి దేవేందర్,మాజీ ఉప్ప సర్పంచ్ అన్నారం గోపాల్ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆదిరెడ్డి మోహన్ రెడ్డి,జిల్లా లేబర్ సెల్ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి,కావాలి గోపాల్ మాజీ వార్డ్ మెంబర్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మాధవి గోపాల్ రెడ్డి,మాజీ కో ఆప్షన్ మెంబర్ షాక్ ఇబ్రహీం,అశోక్ రెడ్డి, పూర్ణచందర్ రావు, ఉపేందర్ రెడ్డి,అంజి ముదిరాజ్,నవీన్ ముదిరాజ్,కాలనీ వాసులు గొర్రె వెంకట్ రెడ్డి ప్రశాంత్ రెడ్డి,దయాకర్ గుప్తా తదితరులు పాల్గొనారు.

## బీసీ హక్కుల కోసం బీసీ సేన ఐక్యంగా ముందుకు

### -షాద్ నగర్‌లో బీసీ సేన సమావేశం..




ప్రజావినికిడి,(షాద్ నగర్):ం షాద్ నగర్ బీసీ సేన కార్యాలయంలో,బీసీ సేన నియోజకవర్గ సమావేశం బీసీ సేన నియోజకవర్గ అధ్యక్షుడు చంద్ర శేఖర్ అప్ప గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది.ఈ సమావేశానికి బీసీ సేన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ గారు ముఖ్య అతిథిగా హాజరై,బీసీ వర్గాల సామాజిక,రాజకీయ అభ్యున్నతిపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయన మాట్లాడుతూ, బీసీ హక్కుల పరిరక్షణ,ప్రగతికి బీసీ సేన అన్ని స్థాయిల్లో కృషి చేస్తోందని,ఈ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయడానికి అందరూ ఒకే తాటిపై రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి భూషణ్ నరేష్,కోశాధికారి చందూలాల్,పరుఖ్ నగర్ మండల అధ్యక్షులు మేకల వెంకటేష్,యువత ఉపాధ్యక్షులు శివ ముదిరాజ్,ప్రధాన కార్యదర్శి రవి మల్కాపూర్,బీసీ టౌన్ యూత్ పద్మ వెంకటేష్,అసెంబ్లీ మహిళా అధ్యక్షులు వరలక్ష్మి,టౌన్ అధ్యక్షులు భాగ్యలక్ష్మి ప్రధాన కార్యదర్శి సౌజన్య,ప్రచారక్ కార్యదర్శి మమత,ఉపాధ్యక్షులు విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు భవిష్యత్తులో బీసీ హక్కుల కోసం మరిన్ని కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రత్యేక కార్యచరణ రూపొందించేందుకు ఈ సమావేశంలో చర్చించబడింది.

# సర్పంచుల ముందస్తు అరెస్ట్..

### జన్నారం మండలం ఫోరం అధ్యక్షుడు జాడి గంగాధర్..

**ప్రజావినికిడి, (మంచిర్యాల):జన్నారంమార్చి 28,**



అసెంబ్లీ ముట్టడికి బయలుదేరుతున్న మండలంలోని సర్పంచులను గురువారం ముందస్తుగా జన్నారం పోలీసులు అరెస్టు చేశారు.ఈ సందర్భంగా మండల ఫోరం అధ్యక్షుడు జాడి గంగాధర్ మాట్లాడుతూ, సర్పంచులకు వచ్చే పెండింగ్ బిల్లులను వెంటనే రిలీజ్ చెయ్యాలని ఆయన డిమాండ్ చేశారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో నిధులు కేటాయించాలని, అసెంబ్లీ ముట్టడికి బయలుదేరుతుండగా పోలీస్ వాళ్ళతో అరెస్ట్ చేయించడం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని వారు తెలిపారు. ప్రభుత్వం స్పందించి సర్పంచ్ లకు వచ్చే బిల్లులు వెంటనే విడుదల చెయ్యాలని డిమాండ్ చేస్తున్నామని,లేని యెడల రాబోయే రోజులలో కాంగ్రెస్ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదని వారు హెచ్చరిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జన్నారం మండల సర్పంచ్ లు సంతోష్, రవి,తదితరులు పాల్గొన్నారు.

# రంగంపల్లిలో బీజేపీ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం..

## ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య..



ప్రజావినికిడి,(షాద్ నగర్): ఫరూఖ్ నగర్ మండలం రంగంపల్లి గేట్ వద్ద వేసవి తాపాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రయాణికులకు శీతల నీటి అందుబాటును కల్పించేందుకు బీజేపీ ఫరూఖ్ నగర్ మండల అధ్యక్షులు పిట్టల సురేష్ గారు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు.ఈ చలివేంద్రాన్ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా అందె బాబయ్య గారు మాట్లాడుతూ,వేసవి కాలంలో దాహార్తిని తీర్చే విధంగా ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రం గొప్ప సామాజిక సేవా కార్యక్రమమని, ఇటువంటి ప్రజాహిత కార్యక్రమాలను మరింత ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అన్నారు.అలాగే, ప్రజాసేవలో బీజేపీ ఎప్పుడూ ముందు ఉంటుందని,సామాన్య ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పార్టీ నిరంతరంగా కృషి చేస్తుందని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వెంకటేష్ గుప్త,ప్యాట అశోక్,వంశీ కృష్ణ, ఎంకనోళ్ల వెంకటేష్, ప్రశాంత్ ముదిరాజ్, శ్రీనివాస్ చారి,శివకృష్ణ తదితరులు పాల్గొని తమ మద్దతును తెలిపారు. చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన పిట్టల సురేష్ ని అందె బాబయ్య ప్రత్యేకంగా అభినందించి,సేవా దృక్పథంతో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని జరగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పిట్టల పాపయ్య,జవాజి లక్ష్మయ్య,సారం అంజయ్య గౌడ్, బద్దుల శ్రీకాంత్, చౌలపల్లి రవీందర్ గౌడ్,దుర్గం రాఘవేందర్,గడ్డాల రమేష్, గుంటి శ్రీకాంత్, పిట్టల శివకుమార్, రంగంపల్లి బూత్ అధ్యక్షుడు జవాజి శివకుమార్,జవాజి వేణు,జె.సురేష్,గుంటి సత్తయ్య,గడ్డల కృష్ణ, గుంటి లక్ష్మయ్య, చెక్కల బిక్షపతి,పిల్లి బాబు పోగుల, నర్సింలు,జెట్టి ప్రశాంత్,అజయ్ కుమార్,జవాజి పాండయ్య,పురుగుల పవన్ కళ్యాణ్,పల్లెల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ,ప్రజల సౌకర్యార్థం ఇటువంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని, బీజేపీ నేతలు తమ సహాయ సహకారాలు అందిస్తారని తెలిపారు. ప్రజాసేవే ప్రథమ లక్ష్యంగా,పార్టీ కార్యకర్తలు ఎల్లప్పుడూముందుండి పనిచేస్తారని పేర్కొన్నారు.ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో మరింత విస్తృతంగా చేపట్టేందుకు బీజేపీ కట్టుబడి ఉందని, ప్రజల మేలు కోసం నిరంతరం కృషి చేస్తుందని నేతలు స్పష్టం చేశారు.

# డ్రగ్స్ నిర్మూలన అందరి బాధ్యత

### రాష్ట్ర నార్కోటిక్స్ డిజి సీనియర్ ఐపీఎస్ ఆఫీసర్ సందీప్ శాండిల్య

### డ్రగ్ పోస్టర్ ప్రదర్శనలో రాజేంద్రనగర్ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సామ రవీందర్ రెడ్డి

**ప్రజావినికిడి, (రాజేంద్రనగర్):**రాష్ట్ర నార్కోటిక్స్ డిజి సీనియర్ ఐపీఎస్ ఆఫీసర్ సందీప్ శాండిల్య తో కలిసి యాంటి డ్రగ్ పోస్టర్ ప్రదర్శనలో పాల్గొన్న మొగలిగిద్ద వాసి, రాజేంద్రనగర్ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సామ రవీందర్ రెడ్డి..పోస్టర్ ఆవిష్కరణలో తనకు వచ్చిన అవకాశం సంతోషం కలిగిందని, అలాగే డ్రగ్స్ నిర్మూలనలో తన బాధ్యత పెరిగిందని కూడా తెలపడం జరిగింది.

గురువారం రోజు జూబ్లీహిల్స్ లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల (ఎం సి హెచ్ ఆర్ డి సి) కేంద్రంలో తెలంగాణ రాష్ట్రంలోని డిగ్రీ కళాశాలల అధ్యాపకులకు కళాశాలలో డ్రగ్స్ నిర్మూలన ఎలా చేపట్టాలి,డ్రగ్స్ వల్ల ఎలాంటి నష్టాలు, మార్పులు వస్తాయి, అలాంటి విద్యార్థులను ఎలా గుర్తుపట్టాలి అనే అంశాల మీద తెలంగాణ రాష్ట్ర నార్కోటిక్స్ అధిపతి , డిజీ ఐపీఎస్ ఆఫీసర్ శ్రీ సందీప్ శాండిల్య వివరించారు. నార్కోటిక్స్ అనేది మద్యం నుంచి స్టార్ట్ అయ్యి అతి ప్రమాదకరమైనటువంటి కెమికల్స్ లోకి వెళ్లిపోయిందని ఈరోజు యువత దీనికి బానిసై వాళ్ళ



జీవితాలు పూర్తిగా నాశనం చేసుకుంటున్నారని, తక్షణ కర్తవ్యంగా దీనిని ఆపవలసిన బాధ్యత ఎంతో ఉందని వివరించారు.పోలీస్ వారి బాధ్యతనే కాకుండా సమాజంలో తల్లిదండ్రులది, చదువు చెప్పే గురువులది కూడా అంతే బాధ్యత ఉందని వారి సహాయ సహకారాలు అందించాలని పేర్కొన్నారు. అదేవిధంగా శత్రు దేశాలు భారతదేశం మీద బాంబులతో కాకుండా యువతను, వారి శక్తిని నిర్మూలించేటువంటి డ్రగ్స్ సరఫరా పైన దృష్టి పెట్టి దొడ్డి దారిన దేశంలోకి పంపి యువతను నిర్వీర్యం చేయాలని ప్రణాళికలతో ఉందని బాధ వ్యక్తం చేశారు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో,పక్క రాష్ట్రాల్లో వాడుతున్న వివిధ రకాల ఆధునిక డ్రగ్స్ ను వాటి వల్ల వచ్చే దుష్ప్రభావాలను, డ్రగ్స్ ద్వారా నిజంగా జరిగిన సంఘటనలు వీడియోలు ద్వారా డిగ్రీ కళాశాల అధ్యాపకులకు వివరిస్తూ ఏం చేయాలో కూడా వివరించారు. ఎక్కడైనా పౌరులకు డ్రగ్స్ పై అనుమానం వచ్చినా 1908 కు కాల్ చేస్తే పోలీసు వారు తగు చర్యలు తీసుకుంటారని చెప్పడం జరిగింది. లోకల్ గా వాడేటువంటి వైట్నర్ల గురించి డాక్టర్ రవీందర్ రెడ్డి అడిగిన ప్రశ్నకు ఎంతో వివరంగా సమాచారం అందించారు.ఈ డ్రగ్స్ నిర్మూలన కోసం ప్రతి డిగ్రీ కళాశాలలో విధిగా యాంటీ డ్రగ్ కమిటీని ఏర్పాటు చేయాలని పేర్కొనడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ సామ రవీందర్ రెడ్డి మీడియాతో పంచుకున్న విషయాలు ఏమిటంటే రోజురోజుకు ఇతర రాష్ట్రాల వ్యక్తుల వలస పెరుగుతున్న నేపథ్యంలో కళాశాలలో, పాఠశాలలో,చుట్టుపక్కల ఎవరు డ్రగ్స్ వాడినట్టు తెలిసినా కూడా మన మన సామాజిక బాధ్యతగా పోలీసులకు సమాచారం ఇవ్వగలరని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ లు,డీఎస్పీలు సిఐలు,200 పైగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల లెక్చరర్ లు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మిన వారిపై కఠిన చర్యలు

### మండల వ్యవసాయ శాఖ తాసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి

ప్రజావినికిడి, (మంచిర్యాల): జన్నారం మండలంలోని ఎంపీడీవో కార్యాలయం నందు నకిలీ ప్రత్తి విత్తనాల కట్టడి గూర్చి పంచాయతీరాజ్ రెవెన్యూ శాఖ , వ్యవసాయ శాఖ వారి వారి సిబ్బందితో ఎరువుల విక్రయ కేంద్రాల డీలర్స్ తో సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగిందని గురువారం మండల తాసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నకిలీ ప్రత్తి విత్తనాలను అమ్మరాదని,అమ్మిన వారిపై కటిన చర్యలు తిసుకోవటం జరుగుతుందని తెలిపారు.డీలర్స్ తప్పనిసరిగా రైతులకు ప్రత్తి విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు రశీదు ఇవ్వవలెనాని ఒ సేయ్ శాఖ



మండల తాసిల్దార్ అన్నారు. ప్రతి విత్తనాల గ్లై ఫోసేట్ గడ్డి మందు బయట జిల్లాల నుండి ఇక్కడికి రాకుండా చెక్ పోస్ట్ ల వద్ద నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని తహశీల్దార్ రాజమనోహర్ రెడ్డి మాట్లాడారు.ఇల్లీగల్ ప్రత్తి విత్తనాలు వేసుకున్న రైతులు గ్లైఫోసెట్ గడ్డి మందు వాడడం వలన భూసారం తగ్గిపోవడమే కాక రైతులు క్యాన్సర్ కారక జబ్బులకు లోనవ్తారు, దిగుబడి రాక నష్టపోతారని మండల వ్యవసాయ అధికారిని సంగీత మాట్లాడారు. స్థానిక ఏఎస్ఐ సురేష్ నకిలీ ప్రత్తి విత్తనాలు గడ్డి మందు కొనుగోలు చేసిన రైతులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మాట్లాడారు. ముఖ్యంగా కౌలు రైతులు ఇటువంటి ఇల్లీగల్ ప్రత్తి విత్తనాలు కొనుగోలు చేయటం జరుగుతుంది, అటువంటి వారిపై నిఘా అనుమానాస్పద తనిఖీలు, తప్పనిసరిగా చేయాల్సిన అవసరం ఉందని వ్యవసాయ విస్తరణ అధికార్లు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐలు భానుచందర్, గంగరాజ,వ్యవసాయ విస్తరణ అధికార్లు ఎమ్ త్రిసంధ్య, సయ్యద్ అక్రముల్లహ,కె దివ్య,కె లవన్ క్రిష్ణ,ఎరువుల విక్రయ కేంద్రాల డీలర్స్,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి నూతన కార్యవర్గం

**ప్రజావినికిడి,జన్నారం మార్చి 28,**

తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి ఉమ్మడి గ్రామాలు అయినటువంటి జన్నారం,పొన్కల్, అక్కపెల్లి గూడెం గ్రామాలను ఐక్యం చేస్తూ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగిందని గురువారం ఆ గ్రామాల వ్యవస్థాపకులు ఎరుకల రాజుగౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంటు మహ్మద్ అలీం తెలియజేశారు. గౌరవ అధ్యక్షులుగా గొల్లపెల్లి చంద్రమౌళి గౌడ్,అద్యక్షులుగా తాల్లపెల్లి రాజేష్, ఇంచార్జి గా హైమద్ పాషా,ఉపాధ్యక్షులు మహ్మద్ సమీర్, కట్లకుంట గంగన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రేమ్ సాగర్,శేఖర్, సింహరాజు,దుమల్ల లింగన్న,ప్రధాన







కార్యదర్శి బద్దపురం శివరామకృష్ణ, గట్ల చందు,మణికంఠ ప్రచార కార్యదర్శి జునూగూరి లక్ష్మణ్, హబీబ్,కార్యదర్శి కలీమ్,కట్లకుంట సురేష్,రాసమల్ల అశోక్,కోశాధికారి మర్రిపెల్లి అంజయ్య, అధికార ప్రతినిధి కిరణ్ సింహరాజు,మేడిషెట్టి రవికుమార్ సోషల్ మీడియా ఇన్చార్జి సాదిక్ గుండారపు రాజేష్,ముఖ్య సలహదారులు బొయిని శేఖర్,బట్టల రాకేష్ గౌడ్,బొంతల లక్ష్మణ్, సలహాదారులుగా జిలకర పోషన్న, బుర్రగడ్డ వెంకటేష్ సాదిక్ బాబా,కార్యవర్గ సభ్యులు ఉప్పు వేణు కొండ గోపాల్ గుండా ప్రశాంత్ ముత్తంగి మహేశ్ షకీర్ నీ నియమిచినందుకు అ గ్రామ ఉద్యమ నాయకులు మాట్లాడుతూ,గత ఐదు సంవ్సరాలుగా గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం పోరాడుతూ యెన్నో సేవా కార్యక్రమల్లో ముందు ఉంటూ వస్తున్నా వారికి ఈ పదవులు దక్కడం అనేవి వారికి అరుదైన గౌరవంగా భావిస్తున్నామని, సీనియర్ ఉద్యమ నాయకులు దుమల్ల ఎల్లయ్య, మెరుగు సత్యగౌడ్,ఎరుకల రమేష్ గౌడ్,ఖాదర్ ఖాన్,లింగం,అంజన్న నూతన కమిటి సభ్యులను అభినందించారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక



# టెన్త్ పేపర్ లీకేజీలో ఇద్దరు అధికారుల సస్పెన్షన్

కామారెడ్డి మార్చి 27 ప్రజావినికిడి:(తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు జరుగుతున్నాయి. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు పరీక్షలు జరగనున్నాయి. పరీక్షల సందర్భంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పరీక్షా పత్రం లీకేజీ ఘటనలు చోటు-చేసుకుంటున్నాయి. అధికారులు చర్యలు తీసుకుంటున్నా.. లీకేజీలు మాత్రం ఆగడం లేదు. తాజాగా బుధవారం కూడా కామారెడ్డిలో లీకేజీ ఘటన చోటు-చేసుకుంది. జుక్కల్ జిల్లా పరిషత్ పాఠశాలలో సిబ్బంది పరీక్షా పత్రంలోని కొన్ని ప్రశ్నలను లీక్ చేశారు. బుధవారం కామారెడ్డి జిల్లాలోని జుక్కల్ జిల్లా పరిషత్ పాఠశాలలో పదో తరగతి పరీక్షా పత్రం లీకేజీ అయింది. పరీక్షకు కొన్ని నిమిషాల ముందు సిబ్బంది కొందరు ప్రశ్నలను కాగితంపై రాసి బయటకు పంపారు. ఆ ప్రశ్నలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ విచారణ చేపట్టి చర్యలు తీసుకున్నారు. జుక్కల్ పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ సునీల్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ భీం, ఇన్విజిలేటర్ దీపికపై సస్పెన్షన్ వేటు వేశారు.

# డీలిమిటేషన్‌తో నష్టం

హైదరాబాద్, మార్చి 27 ప్రజావినికిడి:
కేంద్ర ప్రభుత్వం చేపట్టిన డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా తెలంగాణ శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. రాజకీయ ప్రయోజనాలు లేకపోవడం వల్లే తెలుగు రాష్ట్రాల్లో శాసనసభా నియోజకవర్గాల సంఖ్యను కేంద్ర ప్రభుత్వం పెంచలేదని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. గురువారం శాసనసభలో డీలిమిటేషన్‌కు వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో సీఎం తీర్మానం ప్రవేశపెట్టారు. అనంతరం సీఎం మాట్లాడుతూ 'డీలిమిటేషన్‌లో జనాభాను నియంత్రించిన రాష్ట్రాలు నష్టపోకూడదు. ప్రస్తుతం ఉన్న నియోజకవర్గాలనే కొనసాగించాలి. రాష్ట్రంలో అసెంబ్లీ నియోజకవర్గాలు 119 నుంచి 153కు పెంచాలి. ప్రస్తుత జనాభాకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ సీట్లను అధికం చేయాలి. మహిళలకు కేటయించాలి. జనాభా నియంత్రణపై కేంద్రం ఆదేశాలను దక్షిణాది రాష్ట్రాలు పాటించాయి. ఉత్తరాది రాష్ట్రాలు జనాభాను నియంత్రించడంలో విఫలమయ్యాయి. ప్రస్తుతం డీలిమిటేషన్ జనాభా ప్రాతిపదికన జరుగుతున్నదని' సీఎం చెప్పారు. 1971లో రాజ్యాంగ సవరణ ద్వారా డీలిమిటేషన్‌ను 25ఏండ్ల వరకు నిలిపేశారు. అప్పట్లో గందరగోళం నెలకొంది. ఇటీవల తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ డీలిమిటేషన్‌పై సమావేశం ఏర్పాటు చేశారు. జనాభా ఆధారంగా చేసే



నియోజకవర్గాల పునర్విభజనను అంగీకరించబోమని అందులో తీర్మానం చేశాం. జనాభా ఆధారంగా చేసే డీలిమిటేషన్‌ను మాజీ ప్రధాని వాజ్‌పేయి కూడా వ్యతిరేకించారు. దీనిపై కేంద్రం ఇంకా నిర్ణయం తీసుకోలేదని కొందరు అంటున్నారు. దక్షిణాది రాష్ట్రాలకు ప్రస్తుతం లోక్‌సభలో 24 శాతం ప్రాతినిధ్యం ఉంది. డీలిమిటేషన్ జరిగితే ఇది 19 శాతానికి పడిపోతుందని' సీఎం చెప్పారు. దీనికి వ్యతిరేకంగా అందరూ ఒకేమాటపై ఉండాలని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం పెట్టే తీర్మానానికి పార్టీలు, రాజకీయాలకు అతీతంగా మద్దతు ఇవ్వాలి. ఏపీ, తెలంగాణ శాసనసభ నియోజకవర్గాలు పెంచాలని పునర్విభజన చట్టంలో ఉంది. ఇప్పటివరకు వాటిని పెంచలేదు. కేంద్రం వివక్ష చూపుతున్నది. జమ్మూకాశ్మీర్‌లో రాజ్యాంగాన్ని సవరించి 2011 జనాభా లెక్కల ప్రకారం నియోజకవర్గాలను 83 నుంచి 90కి పెంచారన్నారు. సిక్కింలో 2018లో అప్పటి క్యాబినెట్ తీర్మానం చేస్తే, ఇప్పుడు నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ కొనసాగిస్తున్నారు. రాజకీయ ప్రయోజనం లేకపోవడంతోనే తెలుగు రాష్ట్రాల అసెంబ్లీ సీట్ల పెంపును కేంద్రం పట్టించుకోలేదు. 24 శాతం ప్రాతినిధ్యం ఉన్న దక్షిణాది రాష్ట్రాలు కేంద్రానికి 36 శాతం పన్నులు కడుతున్నాయి. కేంద్రం నుంచి దక్షిణాది రాష్ట్రాలకు వాటా తక్కువ వస్తున్నది. ఉత్తరప్రదేశ్, బిహార్, మధ్యప్రదేశ్‌కు మాత్రం కేంద్రం పన్నుల్లో ఎక్కువ వాటా ఉంది' సీఎం రేవంత్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వంద్వ విధానాలను ప్రజల ముందు ఉంచేందుకే సభలోఈ తీర్మానం ప్రవేశపెట్టినట్టు తెలిపారు. ఈ విషయంలో అవసరమైతే పోరుబాట పడతామని ప్రకటించారు. త్వరలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, మాజీ కుందూరు జానారెడ్డి ఆధ్వర్యంలో అన్ని పార్టీలతో సమావేశం నిర్వహిస్తామని చెప్పారు. ఈ సమావేశానికి అందరూ రావాలని విజ్ఞప్తి చేశారు. సీఎం ప్రసంగం అనంతరం స్పీకర్ ప్రసాద్‌కుమార్ తీర్మానాన్ని సభ ఆమోదానికి ఉంచారు. ఆయా పార్టీలన్నీ ఏకగ్రీవంగా మద్దతు ఇచ్చాయి.

## రాజీవ్ యువ వికాస పథకం మార్పుకు సీఎం సానుకూల స్పందన

**కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు పంది పెంటయ్య..**

**రాజీవ్ యువ వికాస పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి -పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షులు చందుపట్ల యశస్విన్**

**ప్రజావినికిడి,(పెద్ద అంబర్పేట్):**
నిరుద్యోగుల అభ్యున్నతికై సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస పథకంలో రేషన్ కార్డ్ నిబంధనను తొలగించాలని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు పంది పెంటయ్య,యువ నాయకుడు ఎస్సీ సెల్ మున్సిపాలిటీ అధ్యక్షులు చందుపట్ల యశస్విన్ కోరారు.ఈ విషయమై వారు సీఎం రేవంత్ రెడ్డిని ఫోన్లో సంప్రదించగా అందుకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. చాలామంది యువకులు గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డులలో తమ పేర్లను నమోదు చేసుకోలేదని ముఖ్యమంత్రికి వారు వివరించారు.దీంతో ఆ నిబంధనను రాజీవ్ వికాస పథకం నుంచి తొలగించేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నట్లు వారికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ



వికాస పథకానికి నిరుద్యోగులైన యువతి యువకులు తమ పేర్లు నమోదు చేసుకొని పథకాన్ని సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని సూచించారు.ఈ సందర్భంగా వారు సీఎం తో మాట్లాడి రాజీవ్ యువ వికాస పథకానికి రేషన్ కార్డుతో సంబంధం లేకుండా అర్హులైన పేదలు నిరుద్యోగులందరూ అర్హులేనని సీఎం హామీ ఇచ్చారు.అన్ని కులాల వారు ఈ పథకాన్ని సద్వినియోగపరుచుకొని ఉపాధి పొందాలని ఆకాంక్షించారు.ఏప్రిల్ 5వ తేదీలోగా తమ పేర్లను నమోదు చేసుకొని లబ్ధి పొందాలని కోరారు.ఈ పథకంలో అర్హులైన వారికి 50 వేల నుండి ఆరు లక్షల రూపాయలకు రుణ సహాయం లభిస్తుందని 100% నుండి 60 శాతం వరకు సబ్సిడీ ఉంటుందన్నారు. లక్షలు రుణం పొందిన వారికి 100 శాతం సబ్సిడీ లభిస్తుందని తెలిపారు.ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువకులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# లాలూచి పడటం బీఆర్ఎస్ కు అలవాటు

## అసెంబ్లీలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

ప్రజావినికిడి,(హైదరాబాద్):
బీఆర్ఎస్ హాయాంలో వెయ్యి కంపెనీలతో 14 వేల ఎకరాల్లో ఫార్మాసిటీ కడతమని స్థానిక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకులు పేదల నుంచి భూములు గుంజుకున్నరు.అసైన్డ్ భూములతో సహా ఫార్మాసిటీకి వాడుతమని చెప్పిండ్రువాళ్లు ఫార్మాసిటీ కడతమన్న చోట పక్కనే యాచారం, మంచాలా, తుర్కయాంజాల్, ఇబ్రహీంపట్నం,ఎయిర్ పోర్ట్ వరకు కాలుష్యం వస్తదని చెప్పి దానిపై పోరాటం చేసినంఅప్పుడు అన్ని పార్టీలతో కలిపి అఖిలపక్షం ఏర్పాటు చేసి అన్ని కంపెనీలు ఒక్కచోట ఉండకూడదని చెప్పాంహైడ్రా పెడితే పేదల ఇండ్లు కూలగొడతని బీఆర్ఎస్ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నరు.హరీష్ రావు అధికారంలోకి రాకముందు..ఎన్ కన్వెన్షన్ ఎఫ్ టి ఎల్ లో ఉందని ఇదే సభలో మాట్లాడి తర్వాత ములాఖత్ అయినమాట వాస్తవం కాదాఆ తర్వాత అధికారంలోకి వచ్చిన కేసీఆర్ సర్వే చేయిస్తే అయ్యప్ప సొసైటీ,ఎన్ కన్వెన్షన్ ఎఫ్ టి ఎల్ లో ఉందని తేల్చింది.
ఎన్ కన్వెన్షన్ ఎఫ్ టి ఎల్ లో ఉందని.. బఫర్ జోన్ లో కూడా లేదని హైకోర్టులో పిల్ వేసిండు..
ఆ తర్వాత హరీష్ రావు ఇరిగేషన్ మినిస్టర్ అయిన



తర్వాత ఎన్ కన్వెన్షన్ ఎఫ్ టి ఎల్ లో ఉందనే విషయం మరిచిపోయిండుహైడ్రాతో హైదరాబాద్ లో చెరువులు, కుంటలు, కాలువలను కాపాడుకోవాలని మా ముఖ్యమంత్రి,మా ప్రభుత్వం ప్రయత్నిస్తున్నాం
అనంతగిరి నుంచి నల్లగొండ వరకు పారే మూసీ మురికికూపంగా మారిందని మా ముఖ్యమంత్రిని కోరితే ప్రక్షాళన ప్రారంభించారు.హైడ్రాలో పెద్దోళ్లు నష్టపోతే ఆదుకోవడానికి వేరే చోట ఇండ్లు కట్టించాలని ప్రయత్నిస్తున్నాం..అవసరం అయితే, డబుల్ బెడ్ రూం లు ఇవ్వాలని ప్రయత్నిస్తాం..మూసీ ప్రక్షాళన చేయకపోవడం వల్ల లక్షల మంది వివిధ జబ్బులతో నరకం అనుభవిస్తున్నారు.హైడ్రాకు పేదలు, పెద్దలు అనే భావనలేకుండా న్యాయమైన స్ఫూర్తితో పనిచేస్తుంది.
మూసీ సందురీకరణతో పాటు,నల్గొండ జిల్లాకు చెందిన 30-40 లక్షల మంది జీవితాలతో ముడిపడ్డది
ఎన్ కన్వెన్షన్ దగ్గర పూర్వ స్థితికి తెచ్చినం..హరీష్ రావు ఒక్కరోజు మాట్లాడలేదు.ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పద్మాలయ స్టూడియో, అన్నపూర్ణ స్టూడియో ఎన్ కన్వెన్షన్ కూలగొడతం అంటరు.
అధికారంలో ఉన్నప్పుడు వాళ్లతో లాలూచి పడటం బీఆర్ఎస్ కు అలవాటు
మా నల్గొండ ప్రజలు మూసీ ప్రక్షాళన పట్ల హర్షంవ్యక్తం చేస్తున్నారు.
క్రింద ఫ్లోరైడ్, పైనుంచి మూసీ మురికితో ఇబ్బందులు పడుతున్నం.. ముఖ్యమంత్రి మూసీ ప్రక్షాళన అంటున్నరని సంతోషపడేలోపే అడ్డుపడుతున్నరు.
మూసీ ప్రక్షాళన కావొద్దు,నల్గొండోళ్ళు బతుకొద్దనే నెగటివ్ ఆలోచనే తప్పా మంచి ఆలోచనలు రావు
మూసీ ప్రక్షాళనవల్ల మేం బ్రతుకుతమనే ఆశతో ఉన్నరు నల్గొండ ప్రజలు
కూలీపోయిన కూళేశ్వరం కడితే మంచిదా..
గ్రీన్ ఫార్మాసిటీ కట్టి కాలుష్యం లేని పరిశ్రమలను ఏర్పాటు చేస్తున్నాం
శ్రీధర్ బాబు గారి గ్రీన్ ఫార్మాపెట్టి తక్కువ కాలుష్యం జరిగేలా ఉన్న కంపెనీలు ఏర్పాటు చేయాలని ప్రయత్నిస్తున్నాంమంచి పనులకు ప్రతిపక్షం సహకరించాలని కోరుతున్నాం.

# బీసీలను జాగృతం చేస్తాం..!

**బిసి పొలిటికల్ జేఏసీ రాష్ట్ర నాయకులు,రాజు నేత..**

ప్రజావినికిడి,(అంబర్ పేట్):
విద్యా,ఉద్యోగ, రాజకీయాలలో అనగదొక్కబడిన బీసీలను జాగృతం చేస్తామని మలిదశ తెలంగాణ ఉద్యమకారులు,బిసి పొలిటికల్ జేఏసీ రాష్ట్ర నాయకులు,బిజెపి రాష్ట్ర నాయకులు ఎనుగంటి రాజు నేత అన్నారు.హైదరాబాద్ విద్యానగర్లోని బీసీ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 76 ఏండ్లు గడిచినా ఇప్పటి వరకు బీసీలను రాజ్యాధికారం వైపు రానియకుండా అగ్రకులాలు



అడ్డుపడుతున్నాయని ధ్వజమెత్తారు.మొన్న సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ సమావేశాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించడం హర్షదాయకమే.కానీ అసెంబ్లీలో అమలు చేసి రాజ్య సభలో ఆమోద ముద్ర వేసి చట్టం చేసినప్పుడే నిజమైన రిజర్వేషన్లను పొందినవాళ్లమవుతామని స్పష్టం చేశారు. జనాభా దామాషా ప్రకారం 56 శాతం ఉన్న బీసీలకు అన్ని రంగాలలో సమానమైన వాటాను కల్పించాలన్నారు. బీసీలంతా ఉన్నతమైన చదువులు చదువుకునేందుకు కావలసిన అన్ని ఏర్పాట్లను రాష్ట్ర ప్రభుత్వం భరించాలని పేర్కొన్నారు. నాణ్యమైన విద్య ద్వారా ఉద్యోగం, ఉపాధి,రాజకీయ రాజ్యాధికారం సాధ్యమవుతుందని దుయ్యబట్టారు. ప్రభుత్వం బీసీలకు సహకరించకపోతే వచ్చే ఎన్నికల వరకు బీసీల రాజ్యం అవుతుందని తేల్చి చెప్పారు.బీసీలపై కుట్రలు చేస్తే ప్రభుత్వంపై తిరుగబడుతామని బిసి పొలిటికల్ జేఏసీ రాష్ట్ర నాయకులు రాజు నేత హెచ్చరించారు.

# దేవాలయ నిర్మాణాలు..
# గ్రామాల అభివృద్ధికి నిలయాలు..

**పిట్టల గడ్డ తండాలో ఆంజనేయ స్వామి దేవాలయ నిర్మాణం..**

**ఆంజనేయ స్వామి విగ్రహ దాత ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి..**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**దేవాలయ నిర్మాణాలు గ్రామాల అభివృద్ధికి నియాలు అని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అన్నారు.రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలంలోని కందివనం గ్రామం వద్దగల పిట్టల గడ్డ తండాలో తండా వాసులు నూతనంగా శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం నిర్మాణాన్ని చేపట్టారు. దేవాలయ నిర్మాణానికి సంబంధించి దేవాలయంలో ప్రతిష్ఠింప చేయడానికి కావలసిన విగ్రహానికి ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి విరాళం ఇచ్చారు.విగ్రహానికి ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి విరాళం ఇచ్చినందుకు తండావాసులు సంతోషం వ్యక్తం చేశారు. శాసనమండలిలో సమావేశాలు జరుగుతున్న సందర్భంగా ఎమ్మెల్సీ నాగర్కుంట నవీన్ రెడ్డికి బదులుగా మాజీ ఎంపిటిసి కట్న మాధవి రవీందర్,మొగిలిగిద్ద గ్రామ నాయకుడు గుట్ట రాజు తదితరులు పాల్గొని విగ్రహ విరాళాన్ని తండా వాసులకు అందించారు.ఈ కార్యక్రమంలో తండా వాసులతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు

# అసెంబ్లీ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని

**మర్యాద పూర్వకంగా కలిసిన చిలుక మధుసూదన్ రెడ్డి..**

ప్రజావినికిడి,(హైదరాబాద్):
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని గురువారం సాయంత్రం అసెంబ్లీ లోని సిఎం ఛాంబర్ లో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తో కలిసి కోహెడ లో ఏర్పాటు చేయబోయే నూతన మార్కెట్ పై చర్చించిన గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ చిలుక మధుసూదన్ రెడ్డి..ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందిస్తూ సంబంధిత ఉన్నత అధికారులను పిలిచి



కోహెడ మార్కెట్ కి సంబంధించిన పరిపాలన అనుమతులు వేగవంతం చేయాలని..త్వరలో ఇట్టి ప్రాజెక్ట్ పైన సమీక్ష సమావేశం ఏర్పాటు చేయాలని అధికారులను వెంటనే ఆదేశాలు ఇచ్చారు.కోహెడ లో ఏర్పాటు చేయబోయే సమీకృత మార్కెట్ దేశంలో నే ఆదర్శంగా ఉండేలా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి..రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ రఘునందన్ రావు..సిఎం ఓఎస్డీ చంద్రశేఖర్ రెడ్డి తో పాటు పలువురు పాల్గొన్నారు.

# మృతదేహాల గుర్తించటానికి టన్నెల్‌లోపలికి వెళ్లిన క్యాడవర్‌డాగ్స్

ప్రజావినికిడి,(హైదరాబాద్): దోమలపెంట ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంలో క్యాడవర్ డాగ్స్ మృతదేహాల ఆచూకీని గుర్తించడానికి మరోసారి లోపలికి వెళ్లాయి. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదం నేపథ్యంలో సహాయక చర్యలను వేగవంతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటిని నియమించింది. ఆయన ఇక్కడనే ఉంటూ సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. గురువారం ఉదయం 10 గంటలకు ఆయన సహాయక బృందాల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 34 రోజులుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహాయక బృందాలు నిరంతరాయంగా కృషి చేస్తున్నాయని, రోజుకు మూడు షిఫ్టులుగా 600 మంది సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొంటున్నారని వెల్లడించారు. సహాయక బృందాల మధ్య సమన్వయంతో టన్నెల్‌లో ఉన్న మట్టి, టీబీఎం భాగాలు, ఊట నీటిని తొలగిస్తూ సహాయ చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. వెలువడిన వ్యర్థ పదార్థాలను లోకో ట్రైన్ ద్వారా తరలించడంతో పాటు, అధిక సామర్థ్యం గల పంపుల ద్వారా నీటిని బయటకు పంపిస్తున్నట్లు వివరించారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

## గ్రామాల్లో సన్నబియ్యం సరఫరాకు సన్నద్ధం



**అనంతగిరి** మార్చి 27 ప్రజావినికిడి:
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు చౌకధరల దుకాణాల ద్వారా నిరుపేదలకు తెలుగు సంవత్సరాది ఆరంభంలో ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేసేందుకు జిల్లా అధికార యంత్రాంగం సన్నద్ధమైంది ఇప్పటికే సంబంధిత శాఖల అధికారులు మిల్లర్లు డీలర్లతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించింది దీంతో అనంతగిరి మండలంలో గ్రామాల్లో చౌక ధరల దుకాణాలకు ఎంఎల్ ఎస్ పాయింట్ నుంచి సన్న బియ్యం రవాణా చేసింది రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం ఉగాది పండగ నుంచి లబ్ధిదారులకు అందనున్నాయి ప్రభుత్వం దొడ్డు బియ్యం సరఫరా చేయడంతో చాలామంది ఆ బియ్యాన్ని తినలేక ఇతరులకు విక్రయించేవారు వ్యాపారులు ఆ బియ్యాన్ని కిలోకు రూ 4 నుంచి రూ 10 వరకు కొనుగోలు చేసి వివిధ ప్రాంతాలకు టన్నులకొద్దీ అక్రమంగా రవాణా చేసి సొమ్ము చేసుకునే వారు ఇందులో కొందరు డీలర్ల కూడా పరోక్షంగా బియ్యం అక్రమ రవాణాకు సహకరించినట్లు ఆరోపణలున్నాయి సన్న బియ్యం సరఫరా చేస్తుండడంతో అక్రమ రవాణాకు కళ్ళెంపడ నుంది

## పద్మావతి రెడ్డికు మంత్రి పదవి ఇవ్వాలి...

### - ముస్కు శ్రీనివాస్ రెడ్డి



**అనంతగిరి:** మార్చి 27 ప్రజావినికిడి::
కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రి పదవి విస్తరణలు జరుపుతున్న నేపథ్యంలో కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కు మంత్రి పదవి ఇవ్వాలని అనంతగిరి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్క్ శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఉమ్మడి నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ తరపున అత్యధిక మెజార్టీతో గెలుపొందిన మొట్టమొదటి మహిళాగా గుర్తింపు ఉందని తెలిపారు. కోదాడ నియోజకవర్గానికి ఎనలేని సేవలు చేస్తూ, మండలాలను అభివృద్ధి పథంలో నడిపిస్తూ,అసెంబ్లీలో పేదల గొంతుక గా గళం విప్పుతూ, ప్రతినిత్యం కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయడమే ముఖ్య ఉద్దేశంగా పెట్టుకున్న కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికు మంత్రి పదవి ఇవ్వాలని అనంతగిరి మండల కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేశారు..

## ఎసిబికి చిక్కిన విద్యుత్ అధికారి

### లంచం తీసుకుంటుండగా పట్టివేత




హైదరాబాద్, మార్చి 27 ప్రజావినికిడి::
అవినీతి అధికారులను ఎసిబి అధికారులు దాడులు నిర్వహిస్తూ కటకటాల్లోకి నెడుతున్నా వారి తీరు మారడం లేదు. ఎసిబి అధికారులు దాడుల్లో మరో విద్యుత్ శాఖ అవినీతి అధికారి కటకటాల పాలయ్యాడు. జీడిమెట్ల డివిజన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎలక్ట్రికల్ ఏఈ ఎస్ సురేందర్ రెడ్డి దొమ్మర పోచంపల్లి సబ్ డివిజన్‌లో పని చేస్తున్నాడు. దొమ్మర పోచంపల్లి సబ్ డివిజన్ పరిధిలోని బౌరంపేటకు చెందిన ఓ వ్యక్తి కి సంబంధించిన 11 కెవి లైన్ షిఫ్టింగ్ కోసం ఎస్టిమేషన్ వేసేందుకు 30 వేలు రూపాయల లంచం ఆశించడంతో బాధితుడు ఎసిబి అధికారులను ఆశ్రయించాడు. బాధితుని ఫిర్యాదుతో గురువారం 2:45 నిమిషాలకు అవినీతి నిరోధక శాఖ సిటీ- రేంజ్ యూనిట్-2 డిఎస్పీ పి.శ్రీధర్ నేతృత్వంలో డి.పోచంపల్లి సబ్ డివిజన్ కార్యాలయంలో దాడులు నిర్వహించిన ఎసిబి అధికారులు బాధితుని దగ్గర నుండి 30 వేలు లంచం తీసుకొని కుడి చేతి ద్వారా ప్యాంట్ జేబులో పెట్టు-కుంటు-ండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టు-కున్నారు. సదరు ఏఈ సురేందర్ రెడ్డి గత రెండు సంవత్సరాలుగా దొమ్మర పోచంపల్లి సబ్ డివిజన్‌లో విధులు నిర్వహిస్తూ పలు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటు-న్నట్లు- సమాచారం. అతనిని అరెస్ట్ చేసిన అధికారులు విచారణ నిమిత్తం నాంపల్లి ఎసిబి కోర్టుకు తరలించారు. ఈ సందర్భంగా ఎసిబి అధికారులు మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగి ఎవరైనా లంచం అడిగితే 1064 టోల్ ఫ్రీ నంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం రహస్యంగా ఉంచుతామన్నారు.

------

## లీకేజీ గురించి ప్రశ్నిస్తే కేసులు పెడతారా

### బిఆర్ఎస్ నేత ప్రవీణ్ కుమార్



హైదరాబాద్, మార్చి 27 ప్రజావినికిడి::
లీకేజీ కుంభకోణం నుంచి తప్పించుకోవడం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మళ్లీ తన అలవాటు- ప్రకారం అడ్డదారులు తొక్కుతున్నారని బిఆర్ఎస్ సీనియర్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. పదవ తరగతి ప్రశ్నాపత్రాల లీకేజీని ప్రశ్నిస్తే కేసులు పెడతారా..అని నిలదీశారు. లీకేజీ మాఫియాకు, కాంగ్రెస్ నాయకులకు ఉన్న సంబంధాలను ప్రజలకు చెప్పడం నేరమా..? అని అడిగారు. కెటిఆర్ దళితులను ఏమన్నారు.. ఎక్కడ ఎవరిని దూషించారని అట్రాసిటీ- కేసు పెట్టారు..? అని నిలదీశారు. ఆయనకు నిందితుల కులం తెలిసే అవకాశముందా..? అని అడిగారు. పదవ తరగతి విద్యార్థుల్లో ఎస్సి, ఎస్‌టిలు లేరా.. వారికి జరిగిన అన్యాయంపై కెటిఆర్, క్రిషాంక్ మాట్లాడకూడదా..? అని ప్రశ్నించారు. 80 మంది గురుకుల విద్యార్థుల ప్రాణాలు తీసిన రేవంత్ ప్రభుత్వంపైనా, ఎస్సి సబ్ ఎ÷-లాన్ నిధులను పక్కదారి పట్టించినందుకు, యాదాద్రిలో ఉప ముఖ్యమంత్రిని అవమానించినందుకు, 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని గేట్లు- మూసి బంధించినందుకు, అసెంబ్లీ స్పీకర్‌ను దళితుడని అవమానించినందుకు సిఎం రేవంత్ రెడ్డి పైన కేసు నమోదు చేయాలని అన్నారు. చేవెళ్ల, ఇంద్రవెల్లిలో దళితులను మోసం చేసిన రాహుల్ గాంధీ, రేవంత్‌పై కేసు పెట్టాలని పేర్కొన్నారు. లగచర్లలో గిరిజన భూములను కబ్జా చేసిన తిరుపతి రెడ్డిపైనా, గ్రూప్ 1, 2లో వర్గీకరణ హామీ ఇచ్చి మోసం చేసిన రేవంత్‌పైనా అట్రాసిటీ- కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సిఎం రేవంత్‌రెడ్డి విద్యాశాఖ మంత్రిగా పదవ తరగతి పరీక్షలు నిర్వహించడం కూడా చేతకాలేదని ఆరోపించారు.పోలీసులు, అధికారులు ఉండగా నిందితుడు పరీక్ష కేంద్రంలోకి ఎలా వెళ్లారని, జిరాక్స్ సెంటర్లు ఎలా తెరిచాయని అడిగారు. ప్రశ్నాపత్రం సోషల్ మీడియాలో వైరల్ అయ్యే వరకు ఇంటలిజెన్స్ ఏం చేసింది..? అని నిలదీశారు.కెటిఆర్, క్రిశాంక్, దిలీప్ కొణతంపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించాలని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు.

# జగన్ నిర్లక్ష్యం వల్ల పోలవరం ఆలస్యం

### నిర్వాసితులతో చంద్రబాబు సమావేశం -ప్రాజెక్ట్ పనులపై ఏరియల్ సర్వే

పోలవరం మార్చి 27 ప్రజావినికిడి:
గత జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల పోలవరం నిర్మాణంలో తీవ్ర జాప్యం జరిగిందని సిఎం చంద్రబాబు అన్నారు. 2019లో తిరిగి టిడిపి అధికారంలోకి వచ్చివుంటే ఈ పాటికి ప్రాజెక్ట్ పూర్తయ్యేదని అన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతంకి ఏపీ సీఎం చంద్రబాబు చేరుకుని ఏరియల్ వ్యూ ద్వారా ప్రాజెక్టు పనులను పరిశీలించారు. అనంతరం పోలవరం నిర్వాసితులతో ఏర్పాటు-చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఐదేళ్లలో 33సార్లు పోలవరం వచ్చి ప్రాజెక్టు పూర్తి చేయడం, పునరావాస కల్పనపై దృష్టి పెట్టామని పేర్కొన్నారు. కానీ, పోలవరం నిర్వాసితులను గత ప్రభుత్వం పట్టించుకోలేదని మండిపడ్డారు. నిర్వాసితులకు రూ. 10 లక్షలు ఇస్తామని గత ప్రభుత్వం హామీ ఇచ్చి మాట తప్పింది.. టీడీపీ ప్రభుత్వం కొనసాగివుంటే 2020 కంతా పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యేది.. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ వ్యయం కూడా పెరిగింది.. పోలవరం కోసం తెలంగాణలో ఉన్న 7 మండలాలను ఏపీలో విలీనం చేశామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. గత జగన్ పాలనలో డయాఫ్రమ్ వాల్ కొట్టుకు పోయింది.. జగన్ సర్కార్ నిర్లక్ష్యం వల్ల వందల కోట్ల ప్రజాధానం వృధా అయిందని సీఎం చంద్రబాబు ఆరోపించారు. అలాగే,



గత ప్రభుత్వంలో పోలవరానికి వచ్చిన డబ్బులు దారి మళ్లించారు.. దాని వల్ల నిర్వాసితులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. ఇక, ప్రాజెక్ట్ కోసం భూములు ఇచ్చి అనేక ఇబ్బందులు పడ్డారు.. 2027నాటికి పూర్తి స్థాయిలో పునరావాసం కల్పించడమే లక్ష్యంగా పెట్టు-కున్నాం.. పునరావాసం పూర్తయ్యాకనే.. ప్రాజెక్టు నీళ్లు వదిలి పెడతాం.. నిర్వాసితుల ఆదాయం పెరిగే మార్గాలను కూడా కల్పిస్తామన్నారు. నిర్వాసితులు ఇతరుల మాటలు విని మోసపోవద్దు అని సూచించారు. అన్ని డాక్యుమెంట్లు- సరిగ్గా ఉంటేనే కేంద్రం పునరావాసం నిధులు ఇస్తుంది.. దళారులు, మధ్యవర్తులు, దొంగలు లేకుండా నిర్వాసితుల ఖాతాల్లో డబ్బులు వేసిన ఘనత ఎన్డీయే ప్రభుత్వానికి దక్కుతుందని చంద్రబాబు వెల్లడించారు. పోలవరం వ్యూ పాయింట్ నుంచి ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతాన్ని సైతం పరిశీలించారు. ఇక, ఈ సందర్భంగా పోలవరం నిర్వాసితులతో ఏర్పాటు- చేసిన సమావేశానికి ఆయన హాజరు అయ్యారు. గత కొన్నేళ్లగా ఎదురైన సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబుకి పోలవరం నిర్వాసితులు వివరించారు.

అయితే, వరదల సమయంలో ఇల్లు ఖాళీ చేసిన వారిని నాన్ రెసిడెంట్ గా చూపించి పరిహారం ఇవ్వలేదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి పోలవరం నిర్వాసితులు తెలియజేశారు. గత ప్రభుత్వ హయంలో నిర్వాసితులను తెలంగాణలో కలపాలని రోడ్డెక్కినట్టు గుర్తు చేశారు. తమను ఈ ప్రభుత్వమైన అదుకోవాలని వారు కోరారు.

# 'సహకార్ ట్యాక్సీ'...

## ఊబర్, ఓలా, ర్యాపిడోలకు దీటుగా కేంద్రం నూతన విధానం

### త్వరలోనే క్యాబ్ సర్వీసులు - కేంద్రహోంమంత్రి అమిత్ షా వెల్లడి

న్యూఢిల్లీ మార్చి 27 ప్రజావినికిడి:
ప్రస్తుతం దేశంలో గుత్తాధిపత్యాన్ని చెలాయిస్తున్న ఓలా, ఉబెర్, ర్యాపిడో వంటి కంపెనీలకు చెక్ పెట్టేందుకు కేంద్రం సన్నద్ధం అవుతోంది. పబ్లిక్‌ట్రాన్స్ పోర్ట్ కేటగిరీలో సేవలను అందిస్తున్న ఈ కంపెనీలు ప్రయాణికుల జేబుకు చిల్లు పెడుతున్ఆయి. ఆన్‌లైన్ క్యాబ్ బుకింగ్ సేవల వ్యాపారంలో ఇవి గుత్తాధిపత్యాన్ని చెలాయిస్తున్న సంగతి తెలిసిందే. ఇవి ప్రజల నుంచి అధికంగా రేట్లు- వసూలు చేయటం నుంచి డ్రైవర్లకు తక్కువ చెల్లింపు వరకు అనేక ఆరోపణలను సైతం అందుకుంటు-న్న సంగతి తెలిసిందే. అయితే తాజాగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా వీటి గుత్తాధిపత్యానికి బ్రేక్ వేసే అతిపెద్ద ప్రకటన గురించి పార్లమెంటుకు వెల్లడించారు. మోదీ సర్కార్ రానున్న కొద్ది నెలల్లో క్యాబ్ సేవలను ఓలా, ఉబెర్ తరహాలోనే స్టార్ట్ చేసేందుకు సన్నాహాలు చేస్తోందని వెల్లడించారు. ఇందుకోసం సహకార టాక్సీ ఎ÷-లాట్ ఫారమ్ అందుబాటు-లోకి తీసుకొస్తున్నట్లు- ప్రకటించారు. ప్రజలు తమ టూవీలర్స్, త్రీవీలర్స్, ఆటోలు, కార్లను ఇందులో నమోదు చేసుకోవటం ద్వారా ప్రయోజనం పొందవచ్చని పార్లమెంటు-లో ప్రకటించారు. ఈ



సహకార టాక్సీ ఎ÷-లాట్ ఫారమ్ నుంచి వచ్చే లాభాలు నేరుగా రిజిస్టర్ చేసుకున్న డ్రైవర్లకు వెళతాయని ఆయన అన్నారు. ఈ ప్రకటన ప్రైవేటు-సర్వీస్ ప్రొవైడ్లంల్గ÷న ఓలా, ఉబెర్, ర్యాపిడోలకు నిద్రలేకుండా చేస్తోంది. ఇప్పటికే ఓఎన్డీసీ వంటి ఓపెన్ ఫ్లాట్ ఫారమ్ ఆధారంగా బెంగళూరు, దిల్లీ, హైదరాబాద్, చెన్నై వంటి ప్రధాన మెట్రో నగరాల్లో వివిధ యాప్స్ సదరు దిగ్గజ కంపెనీల పోటీ- ఇస్తున్న సంగతి తెలిసిందే. ఇక ఇప్పుడు ప్రభుత్వ యాజమాన్యంలోని సంస్థ రంగంలోకి దిగితే పోటీ- మరింత పెరుగుతుందని తెలుస్తోంది. కానీ ప్రజలకు దీని వల్ల మెరుగైన సేవలు తక్కువ ధరలకు లభించే అవకాశం ఉందని కొందరు భావిస్తున్నారు. ఇదే క్రమంలో కేంద్రం త్వరలోనే అతిపెద్ద ఇన్సూరెన్స్ కంపెనీని కూడా సహకార సంఘాల ఆధారంగా స్టార్ట్ చేయాలనే ప్రణాళికలను రచిస్తోందని అమిత్ షా వెల్లడించటం ప్రైవేటు- బీమా కంపెనీలను కుదిపేస్తోంది. ఓలా ఉబెర్ వంటి పెద్ద కార్పొరేట్ల హవాను రెయిడ్ హెయిలింగ్ వ్యాపారంలో నివారించటానికి ప్రయత్నాలు దీనికి ముందు 2017లోనే దిల్లీలో స్టార్ట్ అయ్యాయి. ఇందులో భాగంగా దిల్లీలోని టాక్సీ డ్రైవర్లు ప్రత్యేకంగా సేవా క్యాబ్ పేరుతో ముందుకొచ్చారు.

ఇదే తరహా చర్యలు కేరళ రాష్ట్రంలోనూ కనిపించాయి. అయితే ఇవి పెద్ద కార్పొరేట్లను ఎదుర్కొని నిలబటంలో సఫలం కాలేకపోయాయి. అయితే కేంద్ర హోం మంత్రి ప్రకటించిన కొత్త యాప్ వీటి ఆధిపత్యాన్ని తట్టు-కుని నిలబడుతుందా లేక మట్టికరుస్తుందా అనే అంశం వేచి చూడాల్సిన విషయం. అయితే బెంగళూరు కేంద్రంగా స్టార్ట్ అయిన ఓఎన్డీసీ ఫ్లాట్ ఫారమ్ నమ్మ యాత్రి మాత్రం కొచ్చి, కలకత్తా, మైసూరు, హైదరాబాద్ వంటి నగరాలకు విస్తరించి ముందుకు సాగుతోంది.

## విజయవాడలో ముస్లింలకు ఇఫ్తార్ విందు...

అమరావతిమార్చి 27 ప్రజావినికిడి:
ప్రస్తుతం పవిత్ర రంజాన్ మాసం కొనసాగుతుండడంతో ఏపీ ప్రభుత్వం ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసింది. విజయవాడ ఏ కన్వెన్షన్ సెంటర్ లో నిర్వహించిన ఇఫ్తార్ విందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరయ్యారు. ముస్లింలతో కలిసి నమాజ్ చేశారు. వారితో కలిసి ఇఫ్తార్ విందు స్వీకరించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, కూటమి పాలనలో ప్రతి ముస్లిం కుటుంబాన్ని పైకి తీసుకువస్తామని భరోసా ఇచ్చారు. వక్ఫ్ బోర్డు ఆస్తులను కాపాడతామని హామీ ఇచ్చారు. పేదలతో నేనుండాలనేదే నా జీవితాశయం అని స్పష్టం చేశారు. పేదవాళ్లను పైకి తీసుకువచ్చేందుకే ఈ నెల 30న పీ4 అమలుకు శ్రీకారం చుడుతున్నామని చెప్పారు.




## మళ్లీ తిరుమల ఆలయంపై వెళ్లిన విమానం

### ఆగ్రహం వ్యక్తంచేసిన పండితులు, భక్తులు

### ఫ్లైయింగ్ జోన్‌గా ప్రకటించాలని డిమాండ్

అమరావతిమార్చి 27 ప్రజావినికిడి:
తిరుమలలో శ్రీవారి ఆలయం నుంచి విమానం మళ్లీ ప్రయాణించింది. గురువారం ఉదయం 8 గంటల సమయంలో ఆలయంపై నుంచి దూసుకెళ్లింది. ఆలయంపై నుంచి విమానాలు వెళ్లడం ఆగమశాస్త్రానికి విరుద్ధం. ఈ వ్యవహారంపై తిరుమల తిరుపతి దేవస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇప్పటికే నో ఫ్లయింగ్ జోన్‌గా తిరుమలను ప్రకటించాలని అనేక సార్లు కేంద్ర పౌర విమానయాన శాఖను తిరుమల తిరుపతి దేవస్థానం కోరింది. అయినా, తమ విజ్ఞని కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడింది. ఇటీవల శాఖ ప్రస్తుత మంత్రి, ఏపీ నేత రామ్మోహన్ నాయకుడు సైతం టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు లేఖ రాశారు. ఇటీవల తరుచుగా విమానాలు శ్రీవారి ఆలయంపై నుంచి వెళ్తున్నాయి. అయితే, గతంలో పోలిస్తే ఇవాళ గోపురానికి సమీపంపైనే విమానం వెళ్లింది. ఈ చర్యపై భక్తులు మండిపడుతున్నారు. కేంద్ర పౌర విమానయాన మంత్రి వెంటనే స్పందించి తిరుమల దేవస్థానాన్ని నో ఫ్లయింగ్ జోన్‌గా ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు.



# దేవుడు రాసిపెట్టినంత కాలం బతికేస్తా



## బిష్ణోయ్ గ్యాంగ్ హెచ్చరికలపై సల్మాన్ ఖాన్ వైరాగ్యం..
## సికందర్ సినిమా ప్రమోషన్ కార్యక్రమంలో స్పందన

బాలీవుడ్ హీరో సల్మాన్ ఖాన్ ను హతమారుస్తామని బిష్ణోయ్ గ్యాంగ్ పదే పదే హెచ్చరికలు చేస్తున్న సంగతి తెలిసిందే. సల్మాన్ ఖాన్ ను అంతమొందించేందుకు పలుమార్లు బిష్ణోయ్ గ్యాంగ్ ప్రయత్నించింది. ఈ హెచ్చరికలు, హత్యాయత్నాలపై సల్మాన్ ఖాన్ తాజాగా స్పందించారు. తన తాజా చిత్రం 'సికందర్' ప్రమోషన్ కార్యక్రమంలో యాంకర్ అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ.. దేవుడు రాసిపెట్టినంత కాలం జీవిస్తానని వైరాగ్యంతో స్పందించారు. తన జీవితం అల్లా చేతుల్లో ఉందని, ఆయన ఎంతకాలం జీవించాలని రాశాడో తెలియదని అన్నారు. ఎవరు ఎంత కాలం జీవించాలని దేవుడు ముందే రాసిపెడతాడని సల్మాన్ చెప్పారు. ఎవరూ కూడా శాశ్వతంగా భూమిమీదే ఉండిపోలేరని, ఆయుష్షు ఉన్నంతకాలం జీవించక తప్పదన్నారు.ఇదిలా ఉండగా, ఇటీవల ముంబైలోని సల్మాన్ అపార్ట్ మెంట్ వద్ద ఇద్దరు యువకులు కాల్పులు జరపడం తెలిసిందే. ఈ ఘటనపై స్పందిస్తూ బిష్ణోయ్ గ్యాంగ్ అప్పట్లో ఓ ప్రకటన విడుదల చేసింది. కాల్పులకు పాల్పడింది తమ మనుషులేనని, సల్మాన్ ను హతమార్చేందుకు ప్రయత్నించామని తెలిపింది. కృష్ణ జింకలను వేటాడిన ఘటనకు సంబంధించి బిష్ణోయ్ కమ్యూనిటీకి సల్మాన్ బహిరంగ క్షమాపణ చెబితే అతడిని ప్రాణాలతో వదిలేసే విషయం ఆలోచిస్తామని పేర్కొంది. కాల్పుల ఘటన నేపథ్యంలో మహారాష్ట్ర ప్రభుత్వం సల్మాన్ ఖాన్ భద్రతను భారీగా పెంచింది.

# రామ్ చరణ్ బర్త్ డే స్పెషల్..
# 'పెద్ది' ఫస్ట్ లుక్ !







గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు సానా దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం ఆర్సీ 16. ఈరోజు చెర్రీ బర్త్ డే సందర్భంగా ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ ఫస్ట్‌లుక్‌ను మేకర్స్ విడుదల చేశారు. అలాగే ముందు అనుకున్నట్టే ఈ చిత్రానికి 'పెద్ది' అనే టైటిల్‌ను ఫిక్స్ చేశారు. 'పెద్ది' ఫస్ట్‌లుక్ సింప్లీ సూపర్బ్‌గా ఉంది. గుబురు గడ్డం, పొడవాటి జుట్టుతో చరణ్ ఊరమాస్ లుక్‌లో అదరగొట్టారు. ఈ చిత్రంలో చెర్రీ పక్కన హీరోయిన్‌గా బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ నటిస్తుండగా... శివరాజ్ కుమార్, బాలీవుడ్ నటుడు దివ్యేందు, జగపతి బాబు తదితరులు ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహమాన్ బాణీలు అందిస్తున్నారు. మైత్రి మూవీ మేకర్స్, వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలు సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నాయి.

# 'వీర ధీర శూర'
## వచ్చేస్తోంది..!




తమిళ స్టార్ హీరో చియాన్ విక్రమ్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'వీర ధీర శూర' ఇప్పటికే ప్రేక్షకుల్లో మంచి బజ్ క్రియేట్ చేసింది. ఈ సినిమాను దర్శకుడు ఎస్.యు.అరుణ్ కుమార్ డైరెక్ట్ చేయగా పూర్తి మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ మూవీ ప్రేక్షకులను ఆకట్టుకునేందుకు సిద్ధమయ్యింది. అయితే, నేడు(మార్చి 27) ఈ సినిమా రిలీజ్ కావాల్సి ఉంది.

కానీ, కొన్ని కారణాల వల్ల ఈ సినిమా రిలీజ్ ఆలస్యం అయ్యింది. కొన్ని సమస్యలు తలెత్తడంతో ఈ సినిమా రిలీజ్ లేట్ అయ్యిందని మేకర్స్ చెప్పుకొచ్చారు. దీంతో మరి ఈ సినిమా నేడు రిలీజ్ అవుతుందా లేదా అనే సందేహం ప్రేక్షకుల్లో నెలకొంది. ఈ విషయంపై మేకర్స్ క్లారిటీ ఇచ్చారు. ఈ చిత్ర రిలీజ్‌కు సంబంధించిన అన్ని సమస్యలు తొలగిపోయాయని.. నేటి సాయంత్రం నుంచి ఈ సినిమా థియేటర్లలో రిలీజ్ అవుతుందని మేకర్స్ స్పష్టం చేశారు.

దీంతో విక్రమ్ అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇక ఈ సినిమాలో దుషారా విజయన్ హీరోయిన్‌గా నటిస్తుండగా జి.వి.ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు.




# శ్రుతిహాసన్ కలల డైరెక్టర్



విశ్వనటుడు కమల్ హాసన్ వారసురాలిగా శ్రుతి హాసన్ చిత్ర పరిశ్రమలోకి వచ్చి రాణిస్తోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే తమిళ, తెలుగు, హిందీ చిత్రాల్లో నటించింది. నటిగా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును దక్కించుకుంది. ఎంతో మంది హీరోలతో ..మరెంతో మంది స్టార్ డైరెక్టర్లతో పనిచేసింది. సాధారణంగా ఏ హీరోయిన్ అయినా పనిచేయాలనే డైరెక్టర్ ఎవరు? అంటే వెంటనే మణిరత్నం పేరు చెబుతుంటారు.ఆయన జానర్ మంచి రొమాంటిక్ స్టోరీల్లో నటించాలని ఆశ పడుతుంటారు. ఆ తర్వాత శంకర్ పేరు వినిపిస్తుంది. ఇండియన్ సినిమాలో వీళ్లిద్దరు ఎంతో ప్రత్యేకమైన డైరెక్టర్లు. కాలం మారినా..తరాలు మారినా? వాళ్లతో పనిచేయడం అన్నది ప్రతీ నటి ఓ డ్రీమ్గా భావిస్తుంది. కానీ శ్రుతి హాసన్ డ్రీమ్ లో ఆ స్టార్ డైరెక్టర్లు ఇద్దరు లేరు. శ్రుతి హాసన్ కలల డైరెక్టర్ ఎవరు? అంటే యువ దర్శకుడు లోకేష్ కనగరాజ్ పేరు చెప్పింది.ఈయన పట్టు మని పది సినిమాలు కూడా తీయలేదు. చేసింది నాలుగైదు సినిమాలే. అయితే దర్శకుడిగా తనకంటూ ఓ బ్రాండ్ ని క్రియేట్ చేసుకున్నాడు. పాన్ ఇండియా మార్కెట్ లో లోకేష్ అంటే ఓబ్రాండ్. తనకంటూ ఓ యూనివర్స్ ని క్రియేట్ చేసుకుని సినిమాలు చేస్తున్నాడు. ఇప్పుడతను సూపర్ స్టార్ రజనీ కాంత్ హీరోగా %-%కూలీ%-% చిత్రం తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే.ఇందులో శ్రుతి హాసన్ కూడా ఓ కీలక పాత్ర పోషిస్తుంది. ఆ రకంగా శ్రుతి హాసన్ డ్రీమ్ %-%కూలీ%-% చిత్రంతో నెర వేరుతుంది. ఈ సినిమా కంటే ముందే అమ్మడు లోకష్ తో కలిసి ఓ యాడ్ షూట్ లో రొమాంటిక్ గానూ నటించింది. ఆ షూట్ తర్వాత ఇద్దరి మధ్య రిలేషన్ ఉన్నట్లు సోషల్ మీడియాలో కథనాలు కూడా వచ్చాయి.

## సైటిఫిక్ థ్రిల్లర్ 'మాతృ' సినిమా మూవీ నుండి
# "చూస్తున్నవేమో" సాంగ్ కు
## దర్శక నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ ప్రశంసలు..!!



ప్రజావినికిడి,(సినిమా): శ్రీ పద్మిని సినిమాస్ బ్యానర్ మీద శ్రీ పద్మ సమర్పణలో బి.శివ ప్రసాద్ నిర్మించిన చిత్రం 'మాతృ'. శ్రీరామ్,నందినీ రాయ్, సుగ్గి విజయ్,రూపాలి భూషణ్ వంటి వారు ముఖ్య పాత్రల్లో నటించిన ఈ చిత్రానికి జాన్ జక్కీ దర్శకత్వం వహించారు.బుర్లే హరిప్రసాద్ ఈ చిత్రానికి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్..ఈ మూవీ షూటింగ్ పూర్తి అయింది. త్వరలోనే విడుదల చేసేందుకు చిత్రయూనిట్ సిద్ధమైంది. ఈ క్రమంలోనే ప్రమోషన్స్ లో జోరు అందుకున్నాయి. 'మాతృ' టైటిల్‌కు తగ్గట్టుగానే "చూస్తున్నవేమో" అబీటు సాగే ఎమోషనల్ సాంగ్ ను దర్శక నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ ప్రశంసించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,"ఈ మధ్యకాలంలో వచ్చిన సైటిఫిక్ థ్రిల్లర్స్ అన్ని మంచి విజయం సాధించాయి,అదే తరహాలో ఈ సినిమా సక్సెస్ అవ్వాలని కోరుకుంటున్నాను. "చూస్తున్నవేమో"సాంగ్ చాలా బాగుంది.ఈ వేసవిలో మాతృ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది, చిత్ర యూనిట్ సభ్యులకు బెస్ట్ విషెస్ తెలుపుతున్నాను అని అన్నారు.'మాతృ' సినిమా నుండి ఏదేదో చెయ్యమంటోంది. మల్లె పూల వాసనె సాంగ్స్ కూడా మంచి ఆదరణ లభించాయి. అన్ని డిఫరెంట్ జానర్స్ లో వేటికదే ఆకట్టుకుంటోంది.శేఖర్ చంద్ర సంగీతం అందించారు.ఈ చిత్రానికి రాహుల్ శ్రీ వాత్సవ్ కెమెరామెన్‌గా, సత్యనారాయణ బల్లా ఎడిటర్‌గా పని చేశారు.త్వరలోనే ఈ సినిమాను గ్రాండ్‌గా థియేట్రికల్ రిలీజ్ చేయబోతున్నారు.

# క్యూట్ ఈషా
## సోషల్ మీడియా ఫాలోయింగ్

టాలీవుడ్‌లో ఉత్తరాది ముద్దుగుమ్మలు, మలయాళీ కుట్టీలు రాజ్యం ఏలుతున్న సమయంలో తెలుగు అమ్మాయిలకు కనీసం అవకాశాలు దక్కడం లేదు. ఇలాంటి సమయంలో టాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చిన తెలుగు అమ్మాయి ఈషా రెబ్బ. వరంగల్‌లో పుట్టిన ఈమె వరంగల్‌లో పెరిగింది. ఎంబీఏ పట్టా పొందిన ఈషా సినిమాలపై ఆసక్తితో మోడలింగ్ చేసింది. దర్శకుడు మోహన కృష్ణ ఇంద్రగంటి సినిమా కోసం ఆడిషన్ ఇచ్చింది. లైఫ్ ఈజ్ బ్యూటీఫుల్ సినిమాలో చిన్న పాత్రలో కనిపించిన ఈషా రెబ్బా అప్పటి నుంచి వరుసగా సినిమాలు చేస్తూనే వచ్చింది. హీరోయిన్ గానే కాకుండా క్యారెక్టర్ ఆర్టిస్టుగాను సినిమాలు చేయడం ద్వారా ఈషా రెబ్బకి మంచి గుర్తింపు దక్కింది.2013లో అంతకు ముందు ఆ తర్వాత, 2015లో బందిపోటు, 2017 అమితుమి ఇలా చెప్పుకుంటూ పోతే చాలా సినిమాల్లోనూ హీరోయిన్‌గా నటించింది. స్టార్ హీరోల సినిమాల్లో హీరోయిన్‌గా నటించే అవకాశాలు రానప్పటికీ చిన్న హీరోల సినిమాల్లో, చిన్న బడ్జెట్ సినిమాల్లో ఈమెకు హీరోయిన్‌గా అవకాశాలు దక్కాయి. సోషల్ మీడియాలో ఈమెకు ఉన్న ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈషా రెబ్బ పేరు నార్త్ అమ్మాయి అనే ఫీల్‌ను కలిగిస్తుందని కొందరు అంటారు. అందుకే టాలీవుడ్‌లో ఈ అమ్మడికి మంచి గుర్తింపు లభించింది అనేది కొందరి మాట. ఆ విషయం పక్కన పెడితే సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613